Regd. No H-634

4 పేజీలు: 7 నయాపైసలు

ఆంధ్రజనత

Andhra Janatha

సంపాదకుడు: కె. యస్. సుబ్రహ్మణ్యం

Hyderabad.

సంపుటి 4 | హైదరాబాద్, మంగళవారం 23-9-1958 | సంచిక 84

మీఇంటికి మీరు దూరంగావున్నా స్వంత ఇంటిలోవున్నట్లు అనుభూతిని కల్గించే స్థలం
న్యూ ప్యారడైజ్ హోటల్
(ఉన్నత శ్రేణికి చెందిన బోర్డింగ్ మరియు లాడ్జింగ్)
(భోజనం, కాఫీ ఎల్లప్పుడు సిద్ధముగా ఉంటాయి)
అన్ని చోట్లకు దగ్గరగా నగర మధ్యన వున్నది.
అతి సమంజసమైన ఛార్జీలు
మోజంజాహి మార్కెట్ హైదరాబాద్.
(B. N. P.)

Iris Inks for ALL PENS IN FIVE COLOURS
ఐరిస్ సిరాలు
ఫౌంటెన్ కలాలకు చాలా మంచివి
తయారు చేయువారు:
Research Chemical Laboratories
H.O: Madras-20, Bangalore-3, New Delhi-1

మైనర్ ఇరిగేషన్ పథకాలకు అధిక ప్రాధాన్యత

కొట్టాయం జిల్లాలో కొత్త రకం విష జ్వరం

ఇంతవరకు 200 మంది పిల్లలకు సోకినదట

టిటేంబరు, సెప్టెంబరు 22

కొట్టాయం జిల్లాలోని తుంపమాన్ ప్రాంతంలో 200 పిల్లలకు ఒక రకమైన విష జ్వరం సోకింది.

విష జ్వరం వ్యాపించిన పై ప్రాంతంలో శానిటరీ ఇన్ స్పెక్టర్ల జట్టు ఒకటి పర్యటిస్తుంది. ఈ జట్టు ఇంటింటికీ తిరిగి పర్యవేక్షణ జరుపుతుంది. ఈ అంటు వ్యాధి ఎలా ప్రారంభమైనదో తెలుసుకొనటానికిగాను పర్యవేక్షణ ప్రారంభించబడినది.

ఇది ఇంత వరకు ఫలానా వ్యాధి అని నిర్ణయించబడలేదు. అయితే ఇది అంటు వ్యాధి రూపంలో గాలిలోకి సూక్ష్మకణాల ద్వారా వ్యాపిస్తున్న ఒక అంటు వ్యాధి అని ఆరోగ్యశాఖాధికారులు భావిస్తున్నారు.

వ్యాధి సోకిన బిడ్డల తల్లులిద్దరికి తప్పించి, పిల్లలకు మాత్రమే వ్యాధి సోకింది.

వ్యాధి పీడితులు ఉపయోగించిన ఆహారం కాంటిల్స్‌ను, రోగులు వాంతి చేసుకొన్న పదార్థాన్ని రక్తాన్ని అధికారులు పరిశోధిస్తున్నారు.

అక్టోబర్-మార్చి దిగుమతి విధానం

కొద్ది రోజులలో ప్రకటించబడగలదని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి వెల్లడి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 22

అక్టోబర్-మార్చి కాలానికి సంబంధించిన దిగుమతి విధానాన్ని ప్రభుత్వం "కొద్ది రోజులలో" ప్రకటించనున్నదని కేంద్ర వాణిజ్య పరిశ్రమల శాఖా మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేడు లోక్ సభలో వెల్లడించారు.

అక్టోబర్-మార్చి నెలల మధ్య అత్యవసరమైన ముడి పదార్థాల దిగుమతికి ఎక్కువ పైకాన్ని కేటాయించటం సాధ్యమైతే, ముడి పదార్థాల కొరత నష్టకాటు కాగలదని శ్రీ శాస్త్రి అన్నారు. తక్కువ మొత్తంలో అత్యవసర ముడి పదార్థాల కొరత మూలంగా దేశంలో ఉత్పత్తి వస్తువుల ధరలు ఇటీవల పెరిగినవని మంత్రిగారు అన్నారు. ఈ ముడి పదార్థాలను జాలివలెగా దిగుమతి చేసుకోనట్లయితే, వస్తువుల ధరలను అదుపులో పెట్టడం కష్టం కాగలదని శ్రీ శాస్త్రి అన్నారు. కంట్రోలు విధానాన్ని ప్రవేశ పెట్టాలన్నట్లయితే రేషనింగ్ కూడా ప్రవేశ పెట్టవలసి వస్తుంది. కాని దేశం అంతటా వ్యాపించి ఉన్న పరిశ్రమల విషయంలో ఆహార ధాన్యాల విషయంలో వలె రేషనింగ్ విధానాన్ని ప్రవేశ పెట్టడం కష్టమన్నారు మంత్రి గారు.

రాష్ట్ర ప్రభుత్వానికి ప్లానింగ్ కమీషన్ సలహా

ఈ సంవత్సరం కార్యక్రమాలకు మరొక కోటి రూపాయలు మంజూరైనట్టు శ్రీ వి.బి. రాజుగారి వెల్లడి

హైదరాబాద్, సెప్టెంబర్ 22

1958-59 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ ద్వితీయ పంచవర్ష ప్రణాళిక వ్యయ పరిమితిని 80 కోట్ల నుంచి 81.2 కోట్ల రూపాయలకు హెచ్చించటానికి ప్లానింగ్ కమిషన్ అంగీకరించినదని ప్లానింగ్ మంత్రి శ్రీ వి. బి. రాజుగారు నేడిక్కడ పత్రికా విలేఖరులకు తెలియజేసారు.

రెవెన్యూ మంత్రి శ్రీ కళా వెంకట రావు, ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, రాష్ట్ర ప్లానింగ్ శాఖ అధికారులతో కలిసి రాష్ట్ర ప్రణాళిక పథకాలకు అవసరమైన పెట్టుబడి వ్యయం గురించి ప్లానింగ్ కమిషన్‌తో రెండు రోజులపాటు చర్చలు జరిపిన అనంతరం శ్రీ వి. బి. రాజుగారు నేడు ఢిల్లీనుంచి వగరాబాద్‌కి వచ్చారు.

ప్లానింగ్ కమిషన్ వారు మంజూరు చేసిన అదనపు మొత్తం 120 లక్షల రూపాయలను కర్నూలు - కడప కాల్వ క్రింద బోదెల, ఉపకాల్వల నిర్మాణానికి, రాజోలిబండ ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మాణానికి (దీనికయ్యే ఖర్చు 76 లక్షల రూపాయలు). టిచర్ల శిక్షణను హెచ్చించినందుకు అదనంగా చేయవలసిన ఖర్చుకు వినియోగించవలగలదని శ్రీ రాజుగారు వివరించారు.

కేంద్రం నుంచి హెచ్చు ధన సహాయం

1958-59 రాష్ట్ర ప్రణాళిక పెట్టుబడికి కేంద్ర ప్రభుత్వ విరాళాన్ని 16 కోట్లనుంచి 19.9 కోట్ల రూపాయలకు పెంచటానికి కేంద్ర ప్రభుత్వం అంగీకరించిందని కూడా శ్రీ రాజుగారు తెలియజేశారు. ప్రస్తుత సంవత్సరంలో ప్రణాళిక పెట్టుబడి వ్యయాన్ని 8 కోట్ల నుంచి 8.8 కోట్లకు పెంచాలన్న రాష్ట్ర ప్రభుత్వ అభ్యర్థనను పరిశీలించగలమని కూడా ప్లానింగ్ కమిషన్ వారు హామీ ఇచ్చినట్టు రాజుగారు వెల్లడించారు (ఈ సంవత్సరం ప్రణాళిక పథకాలకు 8.8 కోట్లు ఖర్చు చెయ్యాలని ఆదిలో రాష్ట్ర ప్రభుత్వం నిశ్చయించిన విషయం పాఠకులకు విదితమే.)

అధికారాలోత్పత్తిని సాధించటానికిగాను మైనర్ ఇరిగేషన్ సౌకర్యాలను వృద్ధి చేయవలసిన అవసరాన్ని గూర్చి ప్లానింగ్ కమిషన్ నొక్కి చెప్పారని శ్రీ రాజుగారు అన్నారు. చెరువుల మరమ్మతులు మున్నగు మైనర్ ఇరిగేషన్ పథకాలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వ నిధులలోనుంచి ఖర్చు చేసి అమలు పరచవలసిందిగా ప్లానింగ్ కమిషను రాష్ట్ర మంత్రులను కోరినది వాటికిగాను ఖర్చు చేసిన పైకాన్ని అతర్వాత కేంద్రం రాష్ట్రప్రభుత్వానికి తిరిగిచెల్లించగలదని ప్లానింగ్ కమిషనువారు హామీ ఇచ్చారని రాజుగారు అన్నారు. మైనర్ ఇరిగేషను పథకాల విస్తరణకుగాను త్వరలో రాష్ట్ర ప్రభుత్వం ఒక సమగ్ర పథకాన్ని చేపట్టనున్నదని శ్రీ రాజుగారు వెల్లడించారు.

ప్రణాళికలో సర్దుబాట్లు

విద్యుచ్ఛక్తి, ఇరిగేషన్ పథకాలకు హెచ్చు ధనం కేటాయించటంగా రాష్ట్ర ద్వితీయ ప్రణాళికలో తగు సర్దుబాట్లు చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ సూచనను కూడా ప్లానింగ్ కమిషన్ వారు అంగీకరించారని శ్రీ రాజుగారు తెలియజేశారు. రాష్ట్ర ద్వితీయ ప్రణాళికలో 24 కోట్ల రూపాయలు కేటాయించబడినవి, ఇది సరిపోదని రాజుగారన్నారు ఈ మొత్తం రాబోవు మూడు వంతులు ఇప్పటికే వ్యయపరచబడినది. విద్యుచ్ఛక్తి పథకాలకు గాను తిరిగి మళ్ళీ కేటాయింపు చేయవలసిన అవసరం ఏర్పడినదని ఆయన అన్నారు ఇతర పద్దుల నుంచి విద్యుచ్ఛక్తి పద్దుకు ధనం కేటాయింపులకు సంబంధించి ప్రతిపాదనలు పంపవలసిందిగా ప్లానింగ్ కమిషన్ వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినట్లు శ్రీ రాజుగారు వెల్లడించారు. 1959-60 ప్రణాళిక పథకాలను పరిశీలించేటప్పుడు ఈ ప్రతిపాదనలు చర్చకు రాగలవని ఆయన అన్నారు.

ద్వితీయ ప్రణాళికకు పెట్టుబడి పనాన్ని సమకూర్చటం విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లతో ప్లానింగ్ కమిషన్ తృప్తి చెందినదని శ్రీ రాజుగారు అన్నారు. రాష్ట్ర ద్వితీయ ప్రణాళిక పెట్టుబడి వ్యయం 175 కోట్ల రూపాయలు కాగా, రాష్ట్ర ప్రభుత్వం తమంతు 59.5 కోట్ల రూపాయలను సమకూర్చు కొనటానికి అంగీకరించినది, అయితే, కాజా అంచనాల వల్ల తేలిన విషయం ఏమిటంటే రాష్ట్ర ప్రభుత్వం విధించిన అదనపు పన్నుల మూలంగా రాష్ట్రం ప్రణాళికా కాలంలో మొత్తం 37 కోట్ల రూపాయలను సమకూర్చుకోగలదు. మొదటి మూడు సంవత్సరాలలోను రాష్ట్రం 34.6 కోట్ల రూపాయలను సమకూర్చు కొన్నది. వచ్చే రెండు సంవత్సరాలలో 22.5 కోట్ల రూపాయలను సమకూర్చుటకు గలమని రాష్ట్ర ప్రభుత్వం ఆశిస్తున్నది.

అదనంగా రాష్ట్రం సేకరించ వలసిన మొత్తం

మొత్తం ప్రణాళికలో నీర్పడు తుండనుకుంటున్న లోటులో కొంత భాగాన్ని భర్తీ చేయటానికిగాను రాష్ట్ర ప్రభుత్వాలు ఆదిలో నిర్ణయించిన తమ వంతు పెట్టుబడి ధనాన్ని

(మిగతా 4వ పేజీలో)

నంబూద్రిపాద్‌పై లోక్‌సభ ధిక్కార నేరారోపణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 22

కేరళ ముఖ్యమంత్రి శ్రీ ఇ. ఎమ్. ఎస్. నంబూద్రిపాద్ లోక్‌సభ హక్కులకు భంగకరంగా ప్రవర్తించారని, అవిషయంపై లోక్‌సభ చర్యజరపాలని స్వతంత్ర సభ్యుడు శ్రీ ఎమ్. ఆర్. మసాని ఈరోజున కోరారు.

ఇందుకు సంబంధించి ఆయన ఒక తీర్మానాన్ని కూడా సభకు సమర్పించారు. దేశ వ్యవహారాల మంత్రికి వ్రాసిన ఒక లేఖలో కేరళ ముఖ్యమంత్రి పార్లమెంటుపట్ల, దేశంపట్ల తమ బాధ్యతలను నిర్వర్తిస్తున్న పార్లమెంటు సభ్యులపై, వివరణ అనే పేరుతో వారు కేరళ ప్రభుత్వాన్ని "తూలబాడటానికి" ప్రయత్నిస్తున్నారని ఆరోపణ చేశారని, ఈ ఆరోపణ చాలా తీవ్రమైనదని ఆయన అన్నారు.

శ్రీ మసాని తీర్మానాన్ని పరిశీలించి లేదు తన నిర్ణయాన్ని ప్రకటిస్తానని స్పీకర్ అన్నారు.

కేరళ పరిస్థితిపై లోక్‌సభ చర్చ

ఈ సమావేశంలో జరగదట

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 22

ఈ వారాంతంలో ముగిసే లోక్‌సభ ప్రస్తుత సమావేశంలో కేరళ పరిస్థితిపై చర్చ జరిగే అవకాశాలు లేవు

కేరళ పరిస్థితిపై చర్చ జరపాలన్న తీర్మానాన్ని ప్రవేశపెట్టిన పి.ఎస్.పి సభ్యుడు శ్రీ కె.టి. మీనన్ నేకరించిన సాక్ష్యాన్నంతటిని కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్‌కు పంపి, దానిపై ఆయన అభిప్రాయాన్ని తెలుసుకోవలసిందిగా దేశ వ్యవహారాల మంత్రిని కోరనున్నట్టు స్పీకర్ లోక్‌సభలో ప్రకటించారు.

టర్కీ అధ్యక్షుని కరాచీ రాక

కరాచీ, సెప్టెంబర్ 22

టర్కీ అధ్యక్షుడు సెలాల్ బేయర్ ఈరోజు మధ్యాహ్నం కరాచీ వచ్చారు. ఆయన ఈ దేశంలో రెండు రోజులు ఉంటారు.

అదనపు పెట్టుబడులు లభిస్తేనే ప్రణాళిక వ్యయం హెచ్చింపు

లోక్‌సభలో మంత్రుల హామీ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 22

లోక్ సభలో ఈ రోజున దేశ వ్యవహారాల మంత్రి పండిత్ పంత్, ప్లానింగ్ మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా ఇద్దరూ కూడా ప్లానింగ్ కమిషన్‌ను గట్టిగా సమర్థించారు.

ద్వితీయ ప్రణాళిక కాజా అంచనాలపైన, విజయావకాశాలపైన ప్లానింగ్ కమిషన్ సమర్పించిన నివేదికపై జరిగిన 14 గంటల చర్చ మధ్యలో జోక్యం కలుగ చేసుకొని శ్రీ పంత్ ఇలా అన్నారు:

"ఈ ప్రణాళిక జాతీయ ప్రణాళికగా అన్ని పార్టీలు అంగీకరించినవి. అందుచేత దీని విజయావిజయాల బాధ్యత అందరూ పంచుకోవాలి. ఈ బాధ్యతను స్వీకరించటానికి నేను సంతోషిస్తున్నాను. ఎందుకంటే ప్రణాళిక బద్ధమైన ఆర్థిక వ్యవస్థ ద్వారా మనం ఇతర ప్రజలకంటె అధిక విజయాన్ని సాధించాం."

శ్రీ నందా మాట్లాడుతూ ద్వితీయ ప్రణాళికలో ప్రజారంగంలో పెట్టుబడి 4,500 కోట్ల రూపాయలే ఉంటుందని, అయితే కాజా అంచనాలలో సూచించిన ప్రకారం కొన్ని అత్యవసరమైన పద్దుల క్రింద మరో 150 కోట్ల రూపాయలు అవసరమని అదనంగా ఆదాయ మార్గాలు లభిస్తేనే ప్రణాళికా వ్యయంలో ఈ హెచ్చింపు చేయాలనుకుంటున్నట్లు స్పష్టీకరించారు లేని పక్షంలో ప్రణాళికా వ్యయం 4,500 కోట్లు మాత్రమే ఉండగలదని ఆయన అన్నారు. అదనంగా లభించగల పెట్టుబడి ధనం ఎంత ఉంటుందనే విషయం ప్రస్తుతం ప్లానింగ్ కమిషన్, రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఆర్థిక మంత్రుల మధ్య జరుగుతున్న చర్చలు పూర్తయిన తర్వాత తెలుస్తుందని శ్రీ నందా అన్నారు.

ఇకముందు ప్రణాళిక సిద్ధం చేసే సమయం తరువు మించిన భారాన్ని పెట్టుకోకుండా ఇతరులకు జరిగిన కృషికి సమతుల్యతలు కలిగేటట్టు చూసుకోవాలని శ్రీ ఎమ్. ఆర్. మసాని తదితరులు చేసిన సలహాలను తోసివేసిన తర్వాత ప్లానింగ్ కమిషన్ నివేదికపై ఈ రోజు సాయంకాలం సభ చర్చను ముగించినది.

పండిత్ పంత్ మాట్లాడుతూ విశాల పెంచటానికి కారణమే లేకపోవ్వారు. కొన్ని రాష్ట్రాల ప్రజలు దేశంలో డబ్బు చలామణి క్లిష్టంగా ఉందేదని, ఇప్పుడు మళ్ళీ పరిస్థితులు రెపరెప లాడుతున్నాయని, తత్ఫలితమేమిటంటే ప్రభుత్వం అప్పులు తీసుకొనటం ద్వారా పెట్టుబడి ధనాన్ని పెంచుకొన వచ్చునని ఆయన అన్నారు. అయితే అదనపు పెట్టుబడులు లభిస్తేనే ప్రణాళికా వ్యయాన్ని హెచ్చించటం జరుగుతుందని ఆయన కూడా హామీ ఇచ్చారు.

నగరంలో టాక్సీ డ్రైవర్ల సమ్మె

హైదరాబాదు, సెప్టెంబరు 22

రాష్ట్రం అంతటా తిరగటానికి అనుమతి ఇవ్వాలని, మీటర్ లేని వాహనాలకు అనుమతి ఇవ్వబడరాదనిలోగడ అధికారులకు చేసుకొన్న విన్నపాలను పురస్కరించుకొని హైదరాబాద్ నగర టాక్సీ డ్రైవర్లు నేడు సమ్మె చేశారు.

రాజధాని విడచి వెళ్ళాలంటే ప్రస్తుతం టాక్సీ డ్రైవర్లు రాష్ట్ర రవాణా అధికారుల అనుమతి పొందవలసి ఉన్నది.

దాదాపు 175 టాక్సీల రాకపోకలు నేడు సమ్మెలో పాల్గొన్నట్టు తెలుస్తున్నది.

సాయంత్రం టాక్సీ డ్రైవర్లు, కార్మికులు కాయల ఊరేగింపు తీశారు. వారి తరఫున ఒక ప్రతినిధి వర్గం హోం మంత్రి శ్రీ రంగారెడ్డిగారిని, పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్‌ను, హైదరాబాదు పోలీసు కమిషనర్‌ను కలుసుకొని, వారికి టాక్సీ డ్రైవర్ల గోడును విన్నవించారు.

ఆచార్య భావే గుజరాత్ ప్రవేశం

సోమనాథ్ పాటన్, (గుజరాత్) సెప్టెంబర్ 22

యాభై మంది కార్యకర్తలతో కలిసి ఆచార్య వినోబాభావే ఈరోజున సోమనాథ్ వద్ద కత్తిను ఖాదేశ్ నుంచి గుజరాత్‌లో ప్రవేశించారు.

ఏడు సంవత్సరాల క్రితం భూదానోద్యమం ప్రారంభించిన తర్వాత ఆచార్య భావే గుజరాత్ రావటం ఇదే ప్రథమం.

ప్రధాని నెహ్రూకు భూటాన్ మహారాజు విందు

పారో, సెప్టెంబర్ 22

ప్రధాని నెహ్రూ, భూటాన్ మహారాజు శ్రీ జిగ్మీదోర్జీ వాంగ్‌చుక్ ఆచారం ప్రకారం ఈ రోజునఒకరి నివాసానికి ఒకరు వెళ్ళి వచ్చారు.

నైనా సంగీత కారులు, నైనిక బ్యాండు దళం వారు వాద్యాలు వాయిస్తూ ముందు నడవగా ప్రధాని ఊరేగింపులో పారోచు నదీ తీరాన ఉన్న జాంగ్‌కోటకు వెళ్ళారు.

మహారాజు, ప్రధాని నెహ్రూను, శ్రీమతి ఇందిరా గాంధీని రాగితో చేయబడి బంగారు నీరు పోయబడిన పెద్ద బుద్ధుని విగ్రహమున్న ఒక మందిరానికి తీసికొని వెళ్ళారు.

జాంగ్‌కోట మరో భాగంలో ప్రధాని నెహ్రూ భూటాన్ లోహపాత్రలు, చేతివస్త్రాలు, చేనేత వస్త్రాలు మొదలగు వాటి ప్రదర్శనాన్ని చూశారు.

ప్రధాని నెహ్రూ బృందానికి మహారాజు విందు చేశారు

ప్రధాని నెహ్రూ మహారాజుకు, మహారాణికి అనేక బహుమానాలు ఇచ్చారు. వీటిలో ఒకరేడియో గ్రాము, ఒక చిన్న ఆటోమేటిక్ టెలిఫోన్ ఎక్స్‌ఛేంజి కూడా ఉన్నాయి. మహారాజు పిల్లలు ముగ్గురికి ప్రధాని బొమ్మలు, ఆట వస్తువులు ఇచ్చారు.

జాంగ్‌స్తూపానికి ప్రధాని వెయ్యి రూపాయలు విరాళమిచ్చారు.

మధ్యాహ్నం పూట మహారాజా, మహారాణి ప్రధాని విడిదికి వచ్చి ఆతిథ్యం స్వీకరించారు.

ఆక్టాయ్, వృత్తి పన్ను నిరసన కమిటీ

మంత్రుల ప్రకటనలకు ఆక్షేపణ

హైదరాబాద్, సెప్టెంబర్ 22

ముఖ్యమంత్రి, హోంశాఖ మంత్రి వర్తకులను గూర్చి చెప్పినకొన్ని మాటలకు ఆక్షేపణ తెలియచేస్తే తీర్మానాన్ని ఆక్టాయ్, వృత్తిపన్ను నిరసన కమిటీ సెప్టెంబర్ 19న జరిగిన అత్యవసర సమావేశంలో ఆమోదించింది.

ఆంధ్రప్రదేశ్ వర్తకులకు ఒక కేంద్ర సంస్థను స్థాపించాలనీ, నవంబరు 28వ తేదీన ప్రారంభం కానున్న ఆంధ్రప్రదేశ్ వర్తకుల సమ్మేళనంలో ఈ విషయం నిర్మాణానికి తుది స్వరూపం ఇవ్వాలనీ సభ వారు తీర్మానించారు.

అమ్మకం పన్ను వ్యవస్థ వివరాలను పరిశీలించడానికి, ఒక వ్యవస్థ ఎలా పని చేస్తున్నదో, పన్ను వసూలు చేసే అధికారులతో వర్తకులు ఎట్టి బాధలకు గురి అవుతున్నారో పరిశీలించడానికి, ఒక ఆక్టాయ్ విచారణ కమిటీని యేర్పరచాలని సభ వారు సూచించారు.

పన్నులను గూర్చి ఈ నెల 30వ తేదీన గవర్నరుకు ఒక విజ్ఞాపన సమర్పించాలని గూడా సభ వారు నిశ్చయించారు.

ఖమ్మం మునిసిపల్ అధ్యక్షునిపై అవిశ్వాస తీర్మానం

ఖమ్మం, సెప్టెంబర్ 22

ఖమ్మం మునిసిపాలిటీ కమ్యూనిస్టు అధ్యక్షుడు శ్రీ సి. హెచ్. లక్ష్మీనర్సయ్యపై అవిశ్వాసాన్ని ప్రకటిస్తూ ఈ రోజున ఒక తీర్మానం ఆమోదించబడింది.

అవిశ్వాస తీర్మానానికి అనుకూలంగా 16, వ్యతిరేకంగా 7 ఓట్లు వచ్చాయి. ఈ ఓటింగ్‌లో సభ్యులందరూ పాల్గొన్నారు.

అవిశ్వాస తీర్మానాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టినది. సి. ఎస్. పి బలపరచినది.

ఈ సమావేశానికి ఖమ్మం డిప్యూటీ కలెక్టర్ శ్రీ ఉమామహేశ్వరరావు అధ్యక్షత వహించారు. తీర్మానాన్ని శ్రీ కోన గోల్లి రామయ్య ప్రవేశపెట్టగా శ్రీ [illegible] బలపరచారు.

"కమిషనర్ చేసిన తీర్మానాలను అమలు చేయక అధ్యక్షుడు ప్రజాప్రతినిధుల పద్ధతులకు తగుగరంగా [illegible] చట్టవిరుద్ధంగాను ప్రవర్తించారు"ని తీర్మానం ఆరోపిస్తున్నది.

వాణిజ్య రంగంలో చైనా పోటీ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 22

మూలు వస్త్రాలు, చేతులతగ మూసె చిన్న ఇంజనీరింగ్ వస్తువులు, బొగ్గు ఎగుమతుల విషయంలో ఇండియాకు చైనా పోటీగా వస్తున్నదని వాణిజ్య పరిశ్రమల శాఖా మంత్రి శ్రీ నరేష్ చంద్ర నేడు లోక్‌సభ ప్రశ్నోత్తరాల సమయంలో వెల్లడించారు.

చైనా పోటీవల్ల ఇండియా ఎగుమతులు ఎంతవరకు దెబ్బ తింటున్నవో అంతి [illegible] పోతేనేగాని కచ్చితంగా చెప్పలేమని శ్రీ నరేష్ చంద్ర అన్నారు.

లెబనాన్‌లో చమౌన్ హయాంకు స్వస్తి

నేడే నూత్న ప్రభుత్వం స్థాపన

బీరుట్, సెప్టెంబర్ 22

లెబనాన్‌లో పశ్చిమ రాజ్యాల మద్దతుతో పరిపాలన సాగిస్తున్న మంత్రివర్గం ఈ రోజున లాంఛన ప్రాయంగా రాజీనామా నిచ్చినది.

ప్రస్తుత అధ్యక్షుడు శ్రీ కామిల్ చమౌన్ స్థానే నూత్న అధ్యక్షుడుగా శ్రీ ఫాద్ చెహాబ్ ఎన్నుకోబడిన సంగతి పాఠకులకు విదితమే.

ఇక ఇప్పుడు చెహాబ్ నూత్న ప్రభుత్వాన్ని ఏర్పరుస్తారు. శ్రీ కామిల్ చమౌన్ ఈరోజున తనమంత్రివర్గం రాజీనామాను అంగీకరించినప్పుడు పరిపాలనా నిర్వహణలో తమకు ఎదురైన కష్టనష్టాలకు ఆ ప్రభుత్వానికి కృతజ్ఞత తెలిపారు.

పదవీ విరమణ చేస్తున్న మంత్రివర్గంలో ప్రధానిగా ఉన్న 70 సంవత్సరాల శ్రీ సమాసోల్ టర్కీలో "దీర్ఘ సెలవు" గడపటానికి వెళ్ళే ముందు గత శనివారం నాడు రాజీనామా పత్రంపై సంతకం చేశారు.

గత వేసవిలో జాతీయ వాదులు ఈయన ప్రభుత్వానికి వ్యతిరేకంగా తిరుగుబాటు జరిపినప్పుడు ఈయన లెబనాన్‌కు అమెరికన్ సేనలను రప్పించారు, ఈ ప్రభుత్వం 1956 నవంబర్‌లో అధికారం స్వీకరించినది.

అధ్యక్షుడు చమౌన్ పదవీ కాలం ఈ రోజు మధ్య రాత్రితో అయిపోతుంది. రేపు శ్రీ చెహాబ్ పదవీ స్వీకారం చేసిన వెంటనే మాత్ర ప్రభుత్వం ఏర్పాటు చేయబడుతుంది.

లెబనాన్‌లో ఈ రోజు అర్ధరాత్రి కర్ఫ్యూ విధించబడింది. బీరుట్‌లో చర్చ గంటలు ఈ రోజున అగకుండా మోగించబడుతూనే ఉన్నాయి. గత వారాంతంలో ఫాద్ నాద్దాఫ్ అనే ఒక ఫలాంగిస్టు జర్నలిస్టును ఎవరో అపహరించారు. ప్రభుత్వ వ్యతిరేక తిరుగుబాటుదారులు ఆయనను హత్య చేశారేమోనని ఫలాంగిస్టులు భయపడుతున్నారు. ఈ చర్యను నిరసన తెలపటానికిగాను సమ్మె చేయాలని వీరు ప్రజలను కోరారు.

బీరుట్ సమీపంలో ఉన్న క్రిస్టియన్ గ్రామాలలో సమ్మె చాలా విజయవంతంగా జరిగినదని వార్తలు వచ్చినవి.

బీరుట్ మాత్రం పూర్తిగా నిర్మానుష్యంగా అగుపించినది నగరంలోని క్రిస్టియన్ వాడలు చిట్టూ కొత్తగా కట్టిన గోడపై సాయుధులైన ఫలాంగిస్టులు కాపలా కాస్తూ ఉన్నారు

వీధులలో సైనిక దళాలు గస్తీ తిరుగుతున్నాయి.

తూర్పు పాకిస్తాన్‌కు ఎనిమిదవ మంత్రి

శ్రీ రాజేంద్రనాథ్ సర్కార్ ప్రమాణ స్వీకారం

ఢాకా, సెప్టెంబర్ 22

పూర్వపు తిరుగుబాటు కాంగ్రెస్ పక్షం సభ్యుడు శ్రీ రాజేంద్రనాథ్ సర్కార్ అధికార అవామీలీగ్-కాంగ్రెస్ మిశ్రమ పార్టీలో సభ్యుడుగా చేరి, అతావుర్ రహమాన్ ఖాన్ మంత్రివర్గంలో ఎనిమిదవ సభ్యుడుగా ఈ రోజున ప్రమాణ స్వీకారం చేశాడు

ఇది ఇలా ఉండగా అసెంబ్లీ స్పీకర్ శ్రీ అబ్దుల్ హకీమ్ భవిష్యత్తు గురించి అధికార, ప్రతిపక్ష మిశ్రమ పార్టీల మధ్య గత మూడు రోజులుగా సాగుతున్న వివాదాన్ని రాజీగా పరిష్కరించుకొనటానికి చేంబర్ లో ప్రయత్నాలు జరుగుతున్నవి.

సర్కార్, రహమాన్ ఖాన్ మంత్రివర్గం లో ప్రవేశించటం ప్రతిపక్ష మిశ్రమ పార్టీకి పెద్ద దెబ్బ అని అభిజ్ఞ వర్గాలవారు భావిస్తున్నారు, ప్రస్తుతం ఆయనను బలపరుస్తున్న కొద్దిమంది హరిజన సభ్యులు కూడా ప్రభుత్వపక్షంలో చేరిపోవచ్చునని వీరు అభిప్రాయ పడుతున్నారు.

స్వతంత్ర అల్జీరియా ప్రభుత్వానికి సుడాన్ పరిగణన

కైరో, సెప్టెంబర్ 22

స్వతంత్ర అల్జీరియా ప్రభుత్వాన్ని సుడాన్ గుర్తించినట్టు ఇక్కడి సుడాన్ రాయబారి నేడు ప్రకటించారు.

ఈ ప్రభుత్వాన్ని ఇంతవరకు గుర్తించని అరబ్ రాజ్యం లెబనాన్ ఒక్కటే.

అల్జీరియా ప్రభుత్వ పరిగణన

ట్యునీషియా, మొరాకోలకు ఫ్రాన్స్ అక్షేపణ

పారిస్, సెప్టెంబర్ 22

స్వతంత్ర అల్జీరియా ప్రభుత్వాన్ని పరిగణించి నందుకు ఫ్రాన్స్ నేడు మొరాకో, ట్యునీషియా, లిబియా దేశాలకు ఆక్షేపన తెలిపినది.

అల్జీరియా ప్రభుత్వ పరిగణన విషయంలో ఆయా దేశాల ప్రభుత్వాలకు ఫ్రాన్స్ ప్రతికూలాభిప్రాయాన్ని తెలియ జేయవలసిందిగా ఫ్రెంచి ప్రభుత్వం తన రాయబారులను ఆదేశించినది.

అల్జీరియా భవితవ్యంపై రిఫరెండం

జహిష్కరించాలని ప్రజలకు స్వతంత్ర ప్రభుత్వం విజ్ఞప్తి

కైరో, సెప్టెంబర్ 22

అల్జీరియా భవితవ్యంపై ఫ్రెంచి ప్రభుత్వం తలపెట్టిన రిఫరెండాన్ని బహిష్కరించాలని కైరోలోని స్వతంత్ర అల్జీరియా ప్రభుత్వం అల్జీరియన్ ప్రజానీకానికి సలహా ఇచ్చినది.

రిఫరెండం జరిగే సమయంలో, మసీదుల వద్ద గాని, మార్కెట్ల వద్ద గాని అల్జీరియన్లు గుమికూడ రాదని కూడా విజ్ఞప్తి చేయబడినది.

ఇంత వరకు ఈ క్రింది దేశాలు నూత్న ప్రభుత్వాన్ని పరిగణించినవి:

అక్కడ అరబ్ రిపబ్లిక్, యెమెన్, ఇరాక్, లిబ్యా, ట్యునీషియా, మొరాక్కో, సౌదీ అరేబియా, జోర్డాన్,

ఫ్రెంచి రాజ్యాంగానికి ఆదిలోనే ఆటంకాలు

పశ్చిమాఫ్రికాలో పెక్కు చోట్ల కొట్లాటలు

డాకార్ (ఫ్రెంచి పశ్చిమ ఆఫ్రికా), సెప్టెంబర్ 22

ఫ్రెంచి రాజ్యాంగ రిఫరెండాన్ని సమర్థించే వర్గానికి, వ్యతిరేక వర్గానికి మధ్య నిన్న ఇక్కడ జరిగిన కలహంలో ఒకరు మరణించారు. నూరు మందికి పైగా గాయపడ్డారు.

మూడు లారీలు తగులబెట్టబడినవి. కార్లను ఆపటం, కొన్ని సందర్భాలలో కార్లలోని వారి పై అత్యాచారాలు జరపటం జరిగిన ఫలితంగా పట్టణంలో ట్రాఫిక్ స్తంభించినది. పరిస్థితి అదుపులో పెట్టటానికి పోలీసులు మూపలతో కొట్లాడవలసి వచ్చినది.

మీ సరియైన మార్గదర్శకత్వముకొరకు ఆంధ్ర ప్రదేశ్ కిసాన్ సభ ప్రధాన కార్యదర్శి గారిట్లు తెలుపుచున్నారు.

హైద్రాబాద్‌లో ఒక ప్రఖ్యాత కంటి డాక్టరుచే నా బిడ్డ కండ్లు పరీక్షింపచేసితిని. కాని వారి పరీక్ష నాకు తృప్తికరముగా లేకుండెను. నా స్నేహితుని సలహాపై డాక్టర్ లుఖ్మాన్ గారితో వారి బోరూం "జనతా ఆప్టిక్స్"లో కలిసితిని. వారు నా కూతురు కండ్లపరీక్ష చేసిరి- వారి పరీక్ష సరియైనదిగా నా కూతురుకు నెమ్మది కలిగినది. మరియు వారు నిర్ధారించిన కంటికోడు వాడుచున్నది. డాక్టరు గారి అనుభవములో పలాటి లోటులేదని చెప్పుటకు నాకేలాటి సందేహములేదు. ఆంధ్ర ప్రదేశ్‌లో వారు సాటిలేని వారుగా ప్రఖ్యాతి గాంచుటగాక ఎల్లరు వీరి సేవచే లాభపడుదురుగాక యని భావిస్తున్నాను.

సం॥

తేది 18-1-58

నేడు దర్శించండి

మదీనా ఆక్షన్‌హాల్ మదీనా బిల్డింగ్ ఫర్నిచర్, క్రాకరీ, కట్లరీ, పాత్రంజీలు, చేతుకర్ర బటన్ నాలీదార్, గ్రాడ్రేజ్, మాక్ బాదంలు మరి ఇతర సామాన్లు మున్నగువాటి హోల్‌సేలు కాగలదు.

మొహమ్మద్ నవాబూబ్
గవర్నమెంట్ అండ్ పబ్లిక్ ఆక్షనీర్స్.

హైద్రాబాదు క్రికెట్ అసోసియేషన్ ఫతేమైదానం, హైద్రాబాద్ (దక్కన్)

పాకిస్తాన్ Vs సౌత్ ఆఫ్రికా 1961 జనవరి 21, 22, 23 తేదీలలో జరుగు క్రికెట్ పోటీ బ్లాకులు అద్దెకిచ్చుట

పశ్చిమభాగంలో 200 సీట్లకు సరిపడు బ్లాకులు విడి విడిగా కేటాయించుటకు దరఖాస్తులు కోరబడుచున్నవి. అసోసియేషన్ వారు 2.0 మామూలు కుర్చీలకు సరిపడు కప్పుగల గాలరీలు నిర్మించి బాడుగకు ఇవ్వదలచుకున్నారు, బాడుగలు కుర్చీకి రూ. 5/- చొప్పున ఇవ్వబడును. బాడుగ దార్లు కావలసిన కుర్చీలు తామే యేర్పాటు చేసుకొనవలెను.

ప్రతి బ్లాకులోను కనీసం 200 సీట్లు మాత్రమే కేటాయించబడును. 200 సీట్లకు పైబడి కావలసిన వారికి 100 సీట్లకు తక్కువగాని పక్షంలో యేర్పాటు చేయబడును.

ఈ వ్యవహారంలో ఆసక్తి కలవారు యీ దిగువ సంతకం దారుకు కుర్చీకి రూ. 5/- చొప్పున చెల్లించి 1960 డిసెంబరు 8వ తేదీలోగా దరఖాస్తులు పంపవలెను. ఇతర వివరాలకు స్వయముగా ఉదయం 10-30 నుంచి 12-30 లేక మధ్యాహ్నం 2-30 నుంచి 4-30 మధ్య కలుపవలెను.

గౌరవ కార్యదర్శి:
హైద్రాబాద్ క్రికెట్ అసోసియేషన్,
ఫతేమైదానం, హైద్రాబాద్.

ఉచితము

మాడిలక్స్ అమెరికన్ బాల్ కాలాతేల్ నెం. 555ను ఉపయోగించిన మీ కేశములు ఎప్పటికి నల్లగా వుంచును. ఈనూనె బట్టతల వారు వాడిన వెంట్రుకలు నల్లగా పొడవుగా పెరిగి వంపులు తిరిగి, పరిశాకవంతముగా వుండును. ఒక సీసా వెల రు. 2/50 పోస్టేజి రు. 1/50 అదనము. పూర్తికోర్సు 3 సీసాల ఖరీదు రు. 7/- పోస్టేజి ఉచితము.

మా బాల్ కాలాతేల్ ప్రఖ్యాతి కొరకు ఒక సీసాకు అందమైన గడియారము, 5 సం॥ గ్యారంటీగలది మరియు ఒక బంగారు వుంగరము ఉచితముగా యివ్వబడును. 3సీసాలకు 3 గడియారములు 4 వుంగరములు యివ్వబడును.

నోటు:- మీ అడ్రసును ఇంగ్లీషులో పెద్దఅక్షరములతో వ్రాయవలెను.

Navjivan Pharmacy
(G.P.H)
Adarsh nagar.
Azadpur Delhi

కార్తీకి సం॥ మార్గశిర శు॥ నవమి
ఉ 7-28 పూర్వాహ్ణ 2-18
రా 11-58 మొ: 1-35 వరకు
(శాలివాహన శకము: 6-9-1882)
1960 నవంబరు 27 ఆదివారము

కార్తీకి సం॥ మార్గశిర శు॥ దశమి
ఉ 6-53 ఉ పూ 2-28
రా 2-45 మొ: 4-23 వరకు
(శాలివాహన శకము: 7-9-1882)
1960 నవంబరు 28 సోమవారము

"వెరవున నూతల నెత్తెలఁ గరముల మత్స్యములఁ బట్టి కడు సంతసముం బొరయుచుఁ ద్రాళ్ళం గ్రువ్వఁగ గర మూహించి మదిఁ బ్రాప్తకాలజ్ఞుండున్."
- భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 35280

1960 నవంబరు 27

ఆదివారము

క్షయరోగ నిరోధము

భారత దేశములో ప్రతి సంవత్సరము అనేకుల ప్రాణాలను బలిగొనుచున్న ఘోర వ్యాధి క్షయ. క్షయ పేరులోనే ఆ రోగముయొక్క ప్రభావము వెల్లడియగుచున్నది. ఒక్కసారి మన దేశములోని ప్రజానీకము జూచినప్పుడు, యీ క్షయ వ్యాధి కారణాలను కొంత ఊహించవచ్చును. సరిగా ఆహారములేక, వసతి సరుపాయాలులేక, తగిన విశ్రాంతి, ఆచ్ఛాదనములులేక చితికిపోవుచున్న ప్రజలు యీ రోగానికి గురియగుటలో ఆశ్చర్యమేమియును లేదు. కొన్ని సందర్భాలలో క్షయ రోగము తిండి, బట్ట, వసతి సదుపాయాలు కలిగిన గృహాలలోగూడ కనుపించుచున్నది. ఇందుకు కారణాలు ప్రత్యేకముగానుండవచ్చును. ఏమైనప్పటికిని యీ వ్యాధి పల్లెలలోను, పట్టణాలలోను హెచ్చుగా కనుపించుచున్నది. ఈ వ్యాధి నివారణకే గాక, నిరోధానికిగూడ తగు యేర్పాటులు గావించవలసియుండును.

ఈ వ్యాధి సోకిన తరువాత, దాని నివారణ అత్యధిక వ్యయ ప్రయాసలతో కూడుకొనిన కార్యము. అసలు యీ వ్యాధికి రాజయక్ష్మయను మరొక పేరు కూడ కలదు. ఇది రాజులకు రావలసిన వ్యాధి యనియు, దీని చికిత్స సాధారణ ఆర్థిక స్తోమత గలిగిన కుటుంబాలకు సాధ్యము కాదనియు యీ పేరు సూచించుచున్నది కాబోలు. అనేకులు తగు చికిత్స సదుపాయములేక, యీ వ్యాధికి ప్రాణాలను అర్పించు నిదర్శనాలను మనము యెన్నింటినైనను చూపించవచ్చును. గడచిన కొన్ని సంవత్సరాలలో క్షయ రోగ నివారణకు చికిత్స సదుపాయములు సాధ్యమైనంత వరకు పెంచబడినవి. కాని రోగుల సంఖ్య అపారముగా నున్నందువలన యీ చికిత్సా సదుపాయాలు మన అవసరాలను తీర్చగలిగినవిగా లేవు. అనేక సందర్భాలలో రోగులు క్షయ రోగ చికిత్సా కేంద్రాలుఉన్న ప్రదేశాలకు వచ్చి, వైద్యాలయములో చోటు దొరకక పడియుండు ఉదాహరణలను యెన్నింటినైనను చూపించవచ్చును. నిజానికి క్షయ రోగ చికిత్సకు వైద్యాలయములో ప్రవేశము కొరకుజేయు కృషి ఒక యజ్ఞముజేసినంత ప్రయాసకరముగానున్న నిదర్శనాలు మా దృష్టికి వచ్చినవి. అందుచేత యీ రోగ నివారణ సదుపాయాలను యితోధికముగా అభివృద్ధి చేయవలసిన అవసరము యెంతయో కలదు.

రోగానికి చికిత్సద్వారా నివారణతోపాటు రోగము రాకుండునట్లుగా నిరోధ కృషి మిక్కిలి ముఖ్యమైనది.ఒక వైపున కొందరు రోగులకు చికిత్స వలన కొంత లాభము జరుగుచుండగా మరొక వైపున ప్రతి సంవత్సరము రోగుల సంఖ్య పెరుగుట వాంఛనీయమైన పరిణామము కాజాలదు. ఈ పెరుగుదలను సకాలములో సక్రమముగా నిరోధించకపోయినచో క్షయ రోగ సమస్యా పరిష్కారము కాజాలదని చెప్పవచ్చును.గడచిన కొన్ని సంవత్సరాలలో క్షయ రోగ నిరోధానికి మన దేశములో కొంత కృషి జరిగినది. ఇందుకొరకు ప్రత్యేకముగా టీకాల ఉద్యమము నిర్వహింపబడినది. బి. సి. జి. టీకాలు క్షయ రోగ నిరోధమునకు ఉపయుక్తములని చెప్పబడుచున్నది. ఈ విషయమై కొందరు అభిప్రాయభేదములను వెల్లడి చేసినప్పటికిని, అధిక సంఖ్యాకుల అభిప్రాయము యీ టీకాల ఉద్యమానికి అనుకూలముగా నున్నది. గత సంవత్సరాలలో మన దేశమున అధిక లక్షల మందికి యీ టీకాలు వేయబడినవి. ఈవిధముగా ప్రభుత్వ స్థాయిలో క్షయ రోగ నివారణకు. నిరోధానికి జరుగుచున్న కృషి ప్రశంసనీయమైనది. ఈ కృషికి ప్రజల సంపూర్ణ సహకారము లభించవలసియుండును. మన దేశములో జీవన ప్రమాణాలను అభివృద్ధి గావించినచో చాల మట్టుకు యీ సమస్యా పరిష్కారానికి ఉపయుక్తము కాగలదని చెప్పవచ్చును. పుష్టికరమైన ఆహారము, అవసరమైన ఆచ్ఛాదనము, శుభ్రమైన వసతి, ఆరోగ్యకరమైన అలవాటులు వెంపొందినచో క్షయ రోగ నిరోధమునకు అత్యంత ప్రయోజనము కలుగగలదు. కావున యీ విషయమై ఆరోగ్యశాఖలు తగు శ్రద్ధ వహించవలసియుండును. ఈ శ్రద్ధకు ప్రజల సహకారము మిక్కిలి అవసరము. ప్రజలలో ఆరోగ్య విజ్ఞానము వెంపొందినచో ఉపయోగకరముగా వుండగలదు. మన దేశము నుండి క్షయ రోగమును అంతరింపజేయు కృషికి పూర్తిగా సహకరించుట ప్రతి పౌరుని కనీస బాధ్యతయైయున్నది.

మోటారు సైకిళ్లు, స్కూటర్లు

122333 ఉత్పత్తి అయినట్లు వెల్లడి

న్యూఢిల్లీ, నవం 26

ద్వితీయ ప్రణాళికలో 11,000 మోటారు సైకిళ్ళు, స్కూటర్ల సాలు సరి ఉత్పత్తిని లక్షించగా, ఈ సంవత్సరం సెప్టెంబరుకు 12,233 మోటారు సైకిళ్ళు స్కూటర్లు ఉత్పత్తి అయినట్లు, పరిశ్రమల మంత్రి శ్రీ మనుభాయ్‌షా లోకసభలో శ్రీ మొరార్కా అడిగిన ప్రశ్నకు లిఖితంగా జవాబిచ్చారు.

దేశంలో 1955లో వీటి ఉత్పత్తి ప్రారంభం అయింది. 1956లో 1022 మోటారు సైకిళ్ళు 4735 స్కూటర్లు ఉత్పత్తి అయినాయి.

ద్వితీయ ప్రణాళిక అంతంనాటికి, మోటారుసైకిళ్ళు, స్కూటర్ల ఉత్పత్తి సాలుకు 24,000 అవుతుందనీ, ఈ రెండు పరిశ్రమలకు వేరుగా డబ్బు కేటాయింపులు జరగలేదనీ, ఈ పరిశ్రమలలో పెట్టిన స్థిరమైన పెట్టుబడి సుమారు రూ. 2.34 కోట్లు అనీ, శ్రీ షా అన్నారు.

వేరుశనగ నూనె ఎగుమతుల ద్వారా కొబ్బరి దిగుమతి

ఉపమంత్రి శ్రీ సతీశ్‌చంద్ర ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 26

వేరుశనగనూనె ఎగుమతి చార్లకు కొబ్బరినూనె, కొబ్బరి దిగుమతి చేసుకునేందుకు ప్రభుత్వం అనుమతి యివ్వడంవల్ల ఏర్పడిన పరిస్థితిని శ్రీ ఎ. శే. గోపాలన్, మరోముగ్గురు సభ్యులూ ప్రభుత్వ దృష్టికితేగా, కేంద్రవాణిజ్య పారిశ్రామిక శాఖ ఉపమంత్రి శ్రీ సతీశ్‌చంద్ర లోకసభలో ఒక ప్రకటనచేస్తూ క్రింది విషయాలు తెలియజేశారు:

"కొబ్బరినూనె దిగుమతి అనుమతించబడడంలేదు. అందువల్ల వేరుశనగ నూనె ఎగుమతిచార్లు కొబ్బరినూనెను దిగుమతిచేసుకుంటున్నారన్న ప్రశ్న లేనేలేదు.

వేరుశనగనూనె ఎగుమతులు విదేశ మారక ద్రవ్యాన్ని ఆర్జిస్తున్నాయి. 1955 లో దాదాపు రు. 21 కోట్ల విదేశ మారక ద్రవ్యంవచ్చింది. ఆతరువాత సంవత్సరాలలో వేరుశనగపంట దిగుబడి హెచ్చినా, స్వదేశంలోనే ఎక్కువధరలు పలకడంవల్ల, విదేశ మార్కెట్లలో పోటీ ఎక్కువగా వుండడంవల్ల వేరుశనగనూనెను ఎగుమతి చేయడం కష్టసాధ్యమయింది.

అంతర్జాతీయ ధరలకు వేరుశనగ నూనెను ఎగుమతిచేయడంవల్ల వచ్చే నష్టానికి పరిహారంగా, ఎక్కువలాభం వచ్చే వేరుశనగ పిట్టు ఎగుమతులను దానికి అనుబంధించాలని కొంతకాలం క్రితం నిర్ణయించబడింది. అంతర్జాతీయ ధరలకూ, స్వదేశంలో పలుకుతున్న ధరలకూ వ్యత్యాసం మరింత హెచ్చినందున పై నిర్ణయంవల్లకూడా ఫలితం లేకపోయింది.

దిగుమతిచేసుకోబడే కొబ్బరిధరలు స్వదేశంలో ధరలకంటే చాలా తక్కువ. దాని అమ్మకంపై ఎక్కువ లాభాలువస్తాయి.అందువల్ల వేరుశనగ నూనె ఎగుమతులకు కొబ్బరి దిగుమతులను జతపరచాలని భావించబడింది. వాటికి పెండర్లు కోరబడ్డాయి.

ఎగుమతిచేసే వేరుశనగనూనె ప్రతి టన్నుకూ అర్ధటన్నుకు సమానమైన కొబ్బరిని దిగుమతిచేసుకునేందుకు వచ్చిన అప్పీళ్లను ఆమోదించారు. ఆమొత్తం 175 టన్నుల కొబ్బరి. 1959 లో కొబ్బరి 90 వేల టన్నులు దిగుమతి చేసుకోబడింది. దానితో పోల్చిచూస్తే, పైన పేర్కొన్న 175 టన్నులూ చాలా స్వల్పం. ఈస్వల్ప మొత్తమాత్రపు కొబ్బరి దిగుమతి చేసుకోవడంవల్ల కొబ్బరినూనె గానుగ పరిశ్రమకు ఏవిధంగానూ దెబ్బతగలదు. ఎగుమతుల పెంపుదలకు ఏపథకాన్నయినా రూపొందించేప్పుడు ప్రభుత్వం వాస్తవికమైన గానుగ యజమానులకు న్యాయమైన మొత్తాలలో దిగుమతి చేసుకోబడిన కొబ్బరిని సప్లయి అయ్యేటట్లు చూస్తుంది.

పంచాయతీ కోర్టుల నిర్వహణ

పరిశీలనకు ఉద్యోగుల బృందం

న్యూఢిల్లీ, నవం 26

గ్రామ ప్రాంతాలలోని న్యాయ పంచాయతీల నిర్వహణను గురించి పరిశీలనలు జరపడానికి కేంద్ర ప్రభుత్వం నెలకొల్పిన ముగ్గురు సభ్యులు గల జట్టు ఆరంగంలో అనుభవజ్ఞులైన వ్యక్తులనుంచీ, సంస్థలనుంచీ సూచనలనూ, అభిప్రాయాలనూ కోరుతున్నది. అభిప్రాయాలూ, సూచనలూ 1960 డిసెంబరు 31వ తేదీలోగా యీ క్రింది చిరునామాకు పంపాలి.

"కార్యదర్శి, పంచాయతీ కోర్టుల పరిశీలక జట్టు, లెజిస్లేటివు శాఖ, న్యాయ మంత్రిత్వశాఖ, న్యూఢిల్లీ".

ఆ జట్టులో యీ క్రింది సభ్యులున్నారు: శ్రీ జి. ఆర్. రాజగోపాల్, ప్రత్యేక కార్యదర్శి, లెజిస్లేటివు శాఖ, న్యాయ మంత్రిత్వశాఖ (అధ్యక్షుడు). శ్రీ ఎ. ప్రకాష్ పంచాయత్ కమిషనరు (సమాజ వికాస సహకార మంత్రిత్వశాఖ ప్రతినిధి.) శ్రీ కె. ఆర్. ప్రభు, డిప్యూటీ కార్యదర్శి, కేంద్ర దేశీయాంగ మంత్రిత్వశాఖ.

హరిజనులకు గృహ వసతి

హైద్రాబాద్, నవం 26

జంట నగరాలలోని హరిజనులకు గృహవసతి కల్పనకై తగు సౌకర్యాల కల్పించే విషయం సాంఘిక సంక్షేమ మంత్రిణి ఆఫీసులో జరిగిన సమావేశంలో చర్చింపబడినది. ఈ సమావేశానికి మేయర్ వేద ప్రకాశ్ రుసాజ్ మున్సిపల్ కమిషనర్ సి. ఎస్. శాస్త్రి హాజరయినారు.

జీడికల్లులో పశువుల ప్రదర్శన

వరంగల్, నవంబర్ 26

ఈనెల రెండవవారంలో జీడికల్లు దేవస్థానకమిటి అధ్వర్యంలో జనగామ పంచాయత్ సమితి ఏర్పాటుచేసినపశువుల ప్రదర్శనలో 90 పోటీదారులు పాల్గొన్నారు. ఇందు 29 పశువుల యజమానులకు వెండికడియాలు బహుమానినవి.

జాతీయ క్రీడా శిక్షక సంస్థ విస్తరణ

దళలవారీగా అభివృద్ధి చేయడానికి సమగ్ర ప్రణాళిక

న్యూఢిల్లీ, నవం 26

జాతీయ క్రీడాసంస్థ పాలకమండలి ఇక్కడ సమావేశమై ఆసంస్థను దళలవారీగా అభివృద్ధి చేసేందుకు ఒక సమగ్ర ప్రణాళికను రూపొందించాలని నిర్ణయించింది. ఇది యీ మండలి మూడవ సమావేశం.

కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ కార్యదర్శి, యీ మండలి అధ్యక్షులూ ఐన శ్రీ పి. ఎస్. కిర్పాల్ యీ సమావేశానికి అధ్యక్షత వహించారు. ప్రతి పాఠశాలకూ బాగా తర్ఫీదు పొందిన క్రీడాశిక్షకుడు వుండాలన్న దీర్ఘకాలిక లక్ష్యాన్ని సాధించేందుకు వీలుగా యీ సంస్థకు అభివృద్ధి ప్రణాళిక రూపొందించబడాలని యీ సమావేశం ఆదేశించింది. ఈ సంస్థకులభ్యంకాగల నిధులనుబట్టి వివిధ దళలలో యీ ప్రణాళిక అమలుజరపబడుతుంది.

పాటియాలాలోని మోతీబాగ్ ప్రాసాదాన్ని దాని పరిసర భవనాలనూ యీసంస్థకు బదిలీ చేసే విషయాన్ని పరిశీలించేందుకు పంజాబు ప్రభుత్వం సుముఖముగా వున్నదని యీ మండలికి తెలియజేయబడింది.

1961 ఫిబ్రవరి మొదటివారములో యీ సంస్థకు ప్రారంభోత్సవం జరుపుతారు. అప్పుడే, రాజకుమారి క్రీడా శిక్షక పథకం తాలూకు శిక్షకులకూ, ఇతర శిక్షకులకూ ఆరునెలల శిక్షణతరగతులు ప్రారంభమవుతాయి.

కుస్తీపట్లు, వాలీబాల్, గారడీవిద్య, క్రికెట్ వీటిలో శిక్షకుల నియామకానికి ప్రాథమిక ఏర్పాట్లు పూర్తయ్యాయని యీ సమావేశంలో వెల్లడించబడింది. మల్లయుద్ధం, ఫుట్‌బాల్, బాస్కెట్‌బాల్, ఎథ్లెటిక్స్, హాకీ — వీటిలో శిక్షకులను నియమించడానికి కూడా ఏర్పాట్లు జరుగుతున్నాయి.

శిక్షకుల నియామకానికి సంబంధించిన విషయాలలో యీసంస్థడైరెక్టరు సంప్రదించడానికి వీలుగా వివిధ ఆటలలో నిపుణులైనవారితో ఒకసంఘాన్ని ఏర్పరచాలని కూడా యీ మండలి నిర్ణయించింది.

రోమ్‌లో జరిగిన ఒలింపిక్ ఆటల పోటీలకు పరిశీలకులుగా వెళ్లిన శ్రీ ఎమ్. కె. కౌల్ (జాతీయ క్రీడాసంస్థ డైరెక్టరు), శ్రీ ఎమ్. ఎస్. కపూర్ (అఖిలభారతక్రీడామండలిసభ్యులు) ల నివేదికను కూడా యీ మండలి పరిశీలించింది. ప్రస్తుతానికి జాతీయ క్రీడాసంస్థ మూడు శిక్షణ తరగతులను నిర్వహించాలని శ్రీ కౌల్, శ్రీ కపూర్లు తమనివేదికలో సూచించారు.

ఈ సంస్థలో వివిధ శిక్షణ తరగతులు సిలబస్ ముసాయిదాను పాలకమండలి సభ్యులకు అందజేసిదానిపై సూచనలు కోరారు. ఈమండలి వచ్చే సమావేశంలో దానికి తుది మెరుగులు దిద్దుతారు.

ఈ సంస్థలో సిబ్బంది నియామకానికి సంబంధించిన ప్రతిపాదనలనూ ఈ సంస్థలో ప్రవేశానికి ముసాయిదా నియమావళినీ యీ మండలి ఆమోదించింది. ఈ మండలి వచ్చేసమావేశం పాటియాలాలో 1960 డిసెంబరు 19వ తేదీన జరుగుతుంది. సమావేశానికి హాజరయినవారిలో రాజకుమారి అమృతకౌర్, జనరల్ కె. ఎస్. తిమ్మయ్య, రాజాభవీంద్రసింగ్, శ్రీ ఎన్. ఎన్. వాంఛూ, శ్రీ ఎమ్. ఎన్. కపూర్, శ్రీ ఎ. ఎస్. ఫెషర్, శ్రీ వి. ఎన్. కాల్‌లు వున్నారు.

25 గ్యాలన్ల నాటు సారా పట్టుబడి

జూదగృహాలపై పోలీసులదాడి

హైద్రాబాద్, నవం 26

పుల్లిబావులి ప్రాంతంలో మోహన్‌లాల్ అను నాతని ఇంట ఐదు మోటార్ ట్యూబులలో నింపిఉన్న 25 గ్యాలన్ల నాటు సారాను పోలీసులు పట్టుకున్నారు. ఈ దాడి జరిగినప్పుడు మోహన్‌లాల్ ఇంటలేడు. నర్సమ్మ అను స్త్రీని పోలీసులు అరెస్టు చేశారు. అఫ్‌జల్‌గంజ్, మహబూబ్‌గంజ్‌లందు కొన్ని సట్టా దుకాణాలపై గూడా పోలీసులు దాడి చేశారు.

లియోపాల్డు విల్లిలో భారతీయ మేజర్ల ఆరోగ్యం

లియోపాల్డువిల్లి, నవంబర్ 26

ఈవారం ప్రారంభంలో మొబుటు సైనికుల చేతుల్లో అత్యాచారానికి గురిఅయిన ఇద్దరు భారతీయ మేజర్ల ఆరోగ్యం కుదుటబడుతున్నది.

వెన్నెముక విరిగినటుల భావింపబడే మేజర్ ఎమ్.వి.గోరె త్వరలోనే ఆస్పత్రినుండి విడుదలచేయబడగలరు. మరోమేజర్ ఎమ్. ఎస్. కథావతి ఆస్పత్రినుండిడిస్‌చార్జిచేయబడినాడు

క్రీనీడలు

కాలం తెస్తున్న మార్పులు ★

కాలం తెస్తున్న మార్పుల్లో ప్రధానమైనవి, నీతి నిజాయితీ, రోజురోజుకూ మృగ్యమైపోతూ ఉండటం; జీవితపు అన్ని రంగాలలోను. కపటం, కృత్రిమత్వం పెరుగడమే దీనికి మూలం అసలుకు నేటి రాజకీయ వ్యవస్థలోనే ఉన్నది. నేడు సంఘాన్ని నడిపించేది, చైతన్యవంతంగా ఉంచేది రాజకీయాలైతే, అట్టి రాజకీయాధికారాన్ని నిర్వహించే నాయకులకు, వారి పార్టీలకు, వాని సిద్ధాంతాలకు ఎట్టి రంగుల్ని పులిమినా, ఏ ముసుగుల్ని వేసినా అంతర్‌గర్భితంగా కాన్పించే సత్యం ఒక్కటే. అది, "ప్రజల్ని వెర్రివాజమ్ములుగా చేసి వారిపై అధికారాన్ని చెలాయించడం."

రాజకీయ వాదియొక్క ప్రధాన లక్షణం ప్రతిఒక్కరూ తన్ను నమ్మేలా, విశ్వసించేలా చేసుకొనడం తను ఏ ఒక్కర్నీ నమ్మకపోవడం. ఎన్ని కల్లో ప్రజలచుట్టూ తిరిగి ఓట్లు సంపాదించి అధికారాన్ని చేజిక్కించుకున్న తర్వాత ప్రజల్ని తన చుట్టూ, ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ త్రిప్పించడం. ఎండమావుల్లో నీరు ఆసించి, చెడిపోయిన వారికంటే ఎన్నికల వాగ్దానాల్ని నమ్మి మోసపోయినవారి సంఖ్యే అధికమేమో? ఇంతకూ ఇదంతా ఏకరువు పెట్టడానికి గల కారణం సంఘాన్ని, చేతాన్ని మరమ్మతు చేస్తామని చేసే ఆర్భాటాల్లో కనపడుతున్నంత జోరు చేతల్లో కాన్పించడం లేదని చెప్పడానికే, మాటల్లో చేతల్లో చాలా తేడా కాన్పిస్తూ ఉన్నదని వివరించడానికే.

నేడు నాగరికత మూడుపూలు, ఆరుకాయలుగా విరిసిస్తున్న కృత్రిమ మత్వం పెరుగుతున్నది. సహజత్వం నశిస్తున్నది. పౌడరు పాలు, డాల్డా నెయ్యి పప్పు దినుసులకు వివిధ ఆహార పభార్థాలకు రంగులు (లిప్‌స్టిక్‌లు పౌడర్లులా) పెచ్చుతున్నవి. ఏదిసరైన సరుకో ఏదికాదో తెలుసుకోలేక పోతున్నాం, అంతా మాయాలజాలా. అందరూ మాయల ఫకీరుల్లా గోచరిస్తున్నారు.

ఈ మధ్య జరిగిన ఒక గోష్ఠిలో ఆహార పదార్థాల కల్తీ పెరుగుతున్నందుకు ఆందోళన వ్యక్తం చేయబడింది. హంతకుడు తాను చేసిన నేరానికి శిక్ష అనుభవిస్తాడని ఆహార కల్తీదారు శిక్ష పడకుండా తప్పించుకుంటాడని ఆహార పదార్థాల్ని అనేక విధాలుగా విషపూరితంచేసి పెక్కుమంది ప్రాణాల తీస్తాడని ఆరోపించబడింది. ఇందులో కొంత సత్యం లేకపోలేదు. దొంగ లేబుల్‌లు వేసి కల్తీ మందుల్ని అమ్మి ప్రజల ఆరోగ్యంతో వ్యాపారం చేసిన వర్తకులు ఉన్నారు. అధిక లాభాలు ఆశించి కృత్రిమ కొరతల్ని సృష్టించి ప్రజల ప్రాణాల తీసినవారూ ఉన్నారు. ఒక్క వాణిజ్య వ్యాపారాలలోనే కాక సమాజపు ఇతర రంగాలలో గూడా ఇట్టి నరరూప రాక్షసులు కాన్పించక పోరు.

ఆహార పదార్థాల కల్తీని గూర్చి వర్తకుని ప్రశ్నిస్తే లభించే సమాధానం ఏమిటి? తగిన డబ్బుపెట్టితే నికార్సయిన సరుకువస్తుంది. చెన్న కాచిన నెయ్యికావాలన్నా రాళ్ళు లేని నాణ్యమైన బియ్యం కావాలన్నా అసలైన పాలు కావాలన్నా వాని ఖరీదు అధికం. అందువల్ల డబ్బుకక్కుర్తితో డాల్డా కలసిన నెయ్యిని పౌడరు పాలను మిరే ప్రోత్సహిస్తున్నారని అంటాడు, ఒకవేళ కల్తీ జరిగినా ఉత్పత్తి స్థలంనుండి వినిమయదారునివరకు వస్తువు వచ్చేవరకు ఎన్నో చేతులు మారుతుందని అందువల్ల అది ఎక్కడ ఏస్థాయిలో రూపురేఖలు మారిందో చెప్పడం కష్టమంటాడు, తన తప్పిదం లేదంటాడు. అవును, ఈ వాదనలో యథార్థం లేకపోలేదు కొంత.

నేరాలు ఎన్నో రకాలు. అందులో ముఖ్యంగా ప్రజల ఆయురారోగ్యాలతో చెలగాటమాడటం క్షమింపరాని విషయం. పెరుగుతున్న ధరలకు తట్టుతోలేక ఏదో జీవితాల వెళ్లదీయాలనుకునేవారు బంగారపు తగలు కొనలేక రోల్డు గోల్డు నగలతో సంతృప్తి పడుతున్నట్టి కల్తీ వస్తువుల కొని వాటిని ప్రోత్సహించిన వారవుతున్నారు. శాసనాల మేరకు అన్నీ సంఘసంక్షేమాన్ని వ్యక్తి పురోభివృద్ధినీ ఆశించేవైనా వానిని ఉల్లంఘించేవారితోబక్కచిక్కినవారే దొరుకుతున్నారుగాని ఘరానా దొంగలు పట్టుబడటంలేదు. లంచగొండితనం, మద్యపాన మేధం, వ్యభిచారం ఇంకా ఎట్టి సాంఘిక సమస్యల తీసుకున్నా కాన్పించే సత్యం ఇదే. పలుకుబడి కలవారు అన్ని శాసనాలకు, ప్రభుత్వాధికారులకు అతీతులు. ఇట్టి కట్టుబాట్లు, నియమాలు అన్నీ సామాన్యుని కొరకేను.

పూర్వులు ముచ్చటగా మూడు విషయాల్లో "ప్రాణమాన విత్త భంగ మందు" అవిద్యావలికితే తప్పులేదన్నారు. నేడు జీవితం సాఫీగా నడవాలంటే ఆ మూడింటికే కాదు ప్రతిదానికి ఎగ్జమ్‌ప్షన్స్ అవసరమేనని అనిపిస్తున్నది. అందువల్లనే ఈ రోజుల్లో నీతి నిజాయితీల గూర్చి ప్రశ్నించడం కోడి గ్రుడ్డుకు వెంట్రుకల్ని వెదకడం వంటిదే.

కలచేది ఒకటి, చెప్పేది మరొకటి, చేసేది ఇంకొకటిగా ఉండరాదు; నేడు సంఘంలో కాన్పించే కృత్రిమత్వానికి మూలం ఇదే. కపటం కుళ్ళు లేని మనస్సు, మాట, కర్మల వల్ల కొరవడిన మానవత్వాన్ని తిరిగి సంపాదించుకోవచ్చును. విషవలయంగా తయారైన నేటి సమాజములోని దోషాల నిర్మూలన సహజత్వాన్ని సాధించడం ఒక్కనాటితో పూర్తి అయ్యే పనికాదు. మంచికొరకు పోరాటాన్ని నిర్విరామంగా కొనసాగించాల్సినదే.

'సి. హెచ్.'

అక్కమాంబ టెక్స్‌టైల్ మిల్సు

వివాదాంశాలపై ఒప్పందం

హైద్రాబాద్, నవంబర్ 26

పశ్చిమ గోదావరి జిల్లా తణుకులో నిహరిశ్రీ ప్రసాద్ గార్ల శ్రీ అక్కమాంబ టెక్స్‌టైల్స్ మేనేజిమెంటుకు పనివారలకు మధ్య జీతభత్యముల గూర్చి తీసివేయబడిన పనివారలగూర్చి వివాదమేర్పడి సెప్టెంబరు 26వ తేదీన పనివారలు సమ్మెనోటీసు యిచ్చారు. ఏలూరు కన్‌సీలియేషన్ ఆఫీసరు రాజీకి చేసిన యత్నములు విఫలమయ్యాయి. అందుచే యీనెల 3,4 తేదీలు 23, 24 తేదీలలో లేబర్ కమిషనర్ శ్రీ గురుస్వామి. అసిస్టెంటుకమిషనర్ డాక్టరు ఆన్సారీ, ఏలూరు లేబర్ ఆఫీసర్ శ్రీ అంజయ్య. మేనేజిమెంటు తరపున శ్రీ గంగాధరరావు, శ్రీ హరిశ్చంద్రప్రసాద్, పనివారల తరపున శ్రీయం. భావనాచార్యులను సంప్రదించారు. తీసివేయబడిన పనివారలను సర్వీసును కంటిన్యూచేస్తూ తిరిగి పనిలోనికి తీసుకొనుటకు 1 సంవత్సరంలో రూ1కి 50 న.పై చొప్పున ప్రస్తుతముండే కూలిపై వేతనాన్ని పెంచుటకు ఉభయ పక్షాలు పరిశ్రమలో క్రమశిక్షణా నిబంధనావళిని అమలు పరచుటకు 5 రోజులు పండగలకు, 2 లోజులు జాతీయ దినాలకు వేతనంతో సెలవుయిచ్చుటకు చెక్కుపైలు వేజ్ బోర్డు సిఫార్సులలో ఉండెడి విషయాలను ప్రభుత్వ సలహాప్రకారం అమలు పరచుటకు ఒప్పందం నేడు జరిగింది.

ఒప్పందంమీద మేనేజిమెంటు తరపున శ్రీ కె.గంగాధరరావు, పనివారల తరపున శ్రీ మాదభూషి భావనాచార్యులు, ప్రభుత్వం తరపున డాక్టరు అన్సారీగార్లు సంతకాలు చేశారు.

అంగోలాలో పోర్చుగల్ దౌర్జన్యకాండ

లండన్, నవంబర్ 26

అంగోలాలోని తాండా తదితర పట్టణాలలో పోర్చుగీసుగార్డుల కిరాతకాలు పెరిగిపోతున్నాయని ఆఫ్రికన్‌లపై తరచుగా దాడులు జరుపడం వారిని అరెస్టుచేయడం హింసించడం పరిపాటి అయినదని లండన్‌లోని అంగోలా విముక్తి ఉద్యమ ప్రతినిధి ఒకరు తెలుపుతున్నారు. అంగోలాకు ఈమధ్య పోర్చుగీసు శ్వేత సైనికులు కొన్ని వచ్చిపడినవి. అదనముగా 15 పట్టణాలలో సైనికస్థావరాలు నిర్మింపబడుతున్నవి అని ఈ ప్రతినిధి తెలుపుతున్నాడు.

మూడవ ప్రణాళికలో పరిశ్రమల అభివృద్ధి

రు. 20 కోట్లు కేటాయింపబడగలవని మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ వివరణ

హైద్రాబాద్, నవంబర్ 26

మూడవ ప్రణాళికా కాలములో ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధికై రు. 20

గోలకొండ పత్రిక
వ్యాసానుబంధం
హైద్రాబాదు. 27-11-60 ఆదివారం

చెమటోడ్చి పనిచేయడమే అభివృద్ధిసాధనకు కీలకం

నవజీవనం తొణికిసలాడుతున్న ఇజ్రాయిల్; ఉత్సాహంతోకలసికట్టుగా పనిచేసే ప్రజానీకం

1948లో ఏర్పడిన ఇజ్రాయిల్ రాజ్యం వివిధ రంగాలలో సాధిస్తున్న అభివృద్ధిని పరిశీలించిన ఆర్థిక పురోభివృద్ధి సాధనకు పంచవర్ష ప్రణాళికల ద్వారా కృషిచేస్తున్న భారత దేశీయులు గ్రహించవలసిన విశేషాలు చాలా గలవని అవగతం కాకమానదు. ఇజ్రాయిల్ రాజ్య స్థాపనకు పూర్వమే 1925 నుండి 1948 లోగా ప్రపంచపు వివిధ భాగాల నుండి ప్యాలస్టయిన్‌కు వేలాదియూదులు వచ్చి, స్థిరపడినారు. మనకువలెనే ఇజ్రాయిల్‌కు వ్యవసాయమే ప్రధాన వృత్తి. పారిశ్రామికంగా అదిగమ వార్త్లంగా అభివృద్ధిని గడించినా ఆదేశ ఆర్థిక పరిపుష్టతకు వ్యవసాయమే మూలాధారం. ఇది అంతా అంగీకరించిన సత్యం. వ్యవసాయాన్ని అక్కడి ప్రభుత్వం గుత్తాధికారంతో ప్రోత్సహించదు. ఆయా ప్రదేశాలలో స్థిరపడిన యూదులు వ్యవసాయోత్పత్తుల మార్కెటింగ్‌కు వ్యవసాయపు పనులకు పరవతి సౌకర్యాల కల్పనకై ఆర్థిక సంఘాలు ఏర్పరచు కున్నారు. ఆర్థికపరంగా చూస్తే ఇజ్రాయిల్‌లోని ఈ యూదుల సెటిల్మెంట్లు ఒక రకమైన భారీ కార్యకలాపాలు సాగించే సంఘాలని వర్ణింపవచ్చును. వీని సభ్యులు సమష్టి జీవనాన్ని గడుపుతారు. సంపాదన గూడా ఇదే పాతివదికపైనే సాగుతుంది. ఇట్టి సెటిల్ మెంట్లనుకిబుట్టుసని వ్యవహరించడం కద్దు. అందరు పశ్చులు కలసి శ్రమించడం ఆ విధంగా లభించే భాగ్యలోగాలను అనుభవించడం ఈ సెటిల్ మెంట్లు అస్తిఅప్పులకు పూచీ వహించడం పేర్కొనదగిన విశేషం. కిబుట్టులు స్వచ్ఛంద సంస్థలు. వీనిలో ఎప్పుడైనా ఏ సభ్యుడైనా చేరవచ్చు లేక విడిపోవచ్చు.

ఈ యూదుల సెటిల్ మెంట్లు వాని ఆర్థిక స్థోమతను బట్టి వాని సభ్యులు వారి కుటుంబాలవివిధావసరాలతీర్చ గలుగుతవి. ఇవి సమష్టి వంటశాలలు భోజనశాలలు స్టోర్ గ్రాములను నిర్వహిస్తవి. కిబుట్టు అనబడు ఈ సెటిల్ మెంట్లలో అధిక సంఖ్యాకులు శాశ్వత సభ్యులే. తాత్కాలిక సభ్యత్వంగూడ ఉంటుంది. ఇవి నిర్వహించేవి ప్రధానముగా వ్యవసాయమైనా చేతివృత్తులు ఇతర పరిశ్రమలను గూడ ఇవి చేపట్టి సమర్థంగా నడుపుతున్నవి.

ప్యాలస్టయినాకు వలసవచ్చిన యూదు యువకులలో ఉత్సాహం శ్రమకోర్చే శక్తి నాకు బాగా కన్పించినది. వారు కష్టించి పనిచేసి ఆదర్శప్రాయులవుతున్నారు. ఆర్థిక ఇబ్బందులను అవరోధాలను అధిగమించడానికి, ఒక్కువంటి పని చేయడమేనని వీరి ప్రగాఢ విశ్వాసం. పరస్పర సహకారమే ఐక్యంగాపురోగమించడమే వీరి ఆయుధం. సహకార దృక్పథం కలసికట్టుతనం లేకపోతే శీఘ్రగతిని ఇజ్రాయిల్ అభివృద్ధిని పుంజించగలిగేది కాదని చెప్పడం అతిశయోక్తి కానేరదు.

కొత్తగా ఏర్పడే యూదుల సెటిల్ మెంట్లకు జాతీయ యూదుల సంస్థలు ఋణాలను ఇవ్వడంద్వారా భూములను కౌలుకు ఇవ్వడం ద్వారా తోడ్పడుతవి. ఇట్టి సెటిల్ మెంట్లు ఇప్పటివరకు చాలా ఏర్పడి అభివృద్ధిని సాధిస్తున్నవి. యంత్రాలు ప్రవేశపెట్టి భారీ వ్యవసాయాన్ని చేపట్టడం పనిని విభాగించుకొని నిర్వర్తించడం నిపుణతను సాధించడంవల్ల అభివృద్ధి సవ్యంగా నడుస్తున్నది.

వారుకలసిపెరుగుతారు కలసిజీవిస్తారు. ఇట్టి గృహాలు అందరికీ అందుబాటులో ఉంటాయి. తల్లిదండ్రులు తమ పిల్లలను ఇట్టి గృహాలలో ఉంచదలవకపోయిన తమవద్దనే ఉంచుకోవడం కద్దు. పాఠశాలకు మాత్రం వెళ్ళి వారు చదువుకొని వస్తారు. పిల్లలు వేరుగా పెరగడంవల్ల తల్లికి పోషణ బాధ్యత భారం తక్కువై ఆమె బాగా పనిచేయగలుగుతుంది. కాని స్త్రీలలో కొందరు తమ ఇండ్లలోనే పిల్లలను ఉంచుకొని పోషించడలచే వారున్నారు. కొంతకాలం మాత్రం రోజులోవారు పనిచేసి మిగతాకాలం తమ పిల్లలతో గడుపుతారు. కొన్ని కిబుట్టులందు తల్లిదండ్రులతోనే వారి పిల్లలను పెరగనిచ్చేఆచారం ఉన్నది. మరికొన్నిగూడా ఇట్టి సౌకర్యాన్ని ఇవ్వ సంకల్పిస్తున్నాయి. పురుషులు కష్టించి పనిచేసినంతకాలం తమ కుటుంబానికి భద్రత ఆర్థికసత్తా లభించి ఉండదు. ప్రపంచ వస్తువులకు ఉండే కనిస ధర మరియు మార్కెట్ ధరలో వ్యత్యాసం ఏర్పడి నష్టంవచ్చే పక్షంలో దానిని పూర్తిచేయడానికై, మార్కెట్ ధర అధికంగా ఉన్నప్పుడు దానినుండి 29 శాతం ఇన్సూరెన్స్ ప్రీమియమున కోయబడుతుంది. ఆ విధంగా రైతుకు కనిసధర ముట్టచెప్పబడుతుంది.

హైఫా ప్రాంతంలోగల ప్రాంతీయ సహకార మార్కెటింగ్ కేంద్రం భవనాలు యంత్రసామగ్రిపై 14 మిలియన్ పౌండ్ల వ్యయపరచింది. ప్రభుత్వం నుండి ఇది తీసుకున్న ఋణం పదిలక్షల పౌన్లు. 1958 లో ఇది 6 లక్షల పౌన్ల లాభాన్ని గడించినది. ఇక్కడి విక్రయ సంఘాలలో సభ్యులకు క్రెడిట్ కార్డు ఇవ్వబడుతుంది. ఆ కార్డుపై కొనుగోలుదారుకు కావలసిన సామగ్రి ఇవ్వడం అతను సహకార మార్కెటింగ్ సంస్థకు అందించే ఉత్పత్తివిలువకింద జమకట్టడం జరుగుతుంది.

కిబుట్టులకు కలిపి ఒక ఫెడరేషన్ ఉన్నది. ప్రతి యేడూవార్షిక సమావేశాలు కార్యవర్గం ఎన్నికా జరుగుతాయి. కిబుట్టు యొక్క ప్రతి 50 మంది సభ్యులకు ఒక ప్రతినిధి ఎన్నుకోబడుతాడు. ప్రతినిధుల సెలక్షన్‌కు ముందు వారి ఎన్నికై ఒక యాక్షన్ కమిటీని జనరల్ బాడీ ఎన్నుకుంటుంది. కిబుట్టుయొక్క వివిధశాఖలఅధిపతులుదీనిలోఉంటారు. కిబుట్టు ఉద్యోగ బృందం రెండు సంవత్సరాల వయస్సుకల యువకులే కన్పించారు. 25 సంవత్సరాల వయస్సులో గృహస్థజీవితం ప్రారంభమవుతుంది. 50 సంవత్సరాలు వచ్చిన తర్వాత ఇక్కడి ప్రజలు వేరు జీవితాన్ని కోరుతారు. ఇక్కడ సమష్టి ఆహార విహారాదులన్నవాటికు స్వంతంగా టీ తయారుచేసుకోవడం గూడా ఉండదు. ఐతే ఇంతకఠోర నియమం సడలిపోతున్నది. గేషల్ హౌజుల్‌లో ఇట్టి చిహ్నాలు కన్పించాయి.

బోర్డులు

కోళ్ల పెంపకం పాడి పరిశ్రమ, కూరగాయల పెంపకం మొదలగు వానికి బోర్డులు ఏర్పరచబడుతవి. వీనిలో ప్రభుత్వం ఉత్పత్తిదారులు సహకార మార్కెటింగ్ సంస్థల సభ్యులకు సమాన ప్రాతినిధ్యం ఉంటుంది. "టునా" అనబడు సహకార మార్కెటింగ్ సంస్థలో వివిధ ఉత్పత్తుల ధరల నిర్ణయిస్తాయి. ప్రభుత్వం వివిధ ఉత్పత్తులకై తగు పథకాల రూపొందిస్తుంది. ఒక్కొక్క రైతు పూర్వం ఎట్టి నిర్బంధం లేకుండా 250 ఎకరాలలో బంగాళ దుంపను సేద్యంచేయవచ్చు. ఇప్పుడు 35 ఎకరాలమేరకే రైతు బంగాళదుంపలు పండించుకోవచ్చును. ప్రభుత్వ నియమాల అనుసరించే పక్షంలోనే రైతుకు వ్యవసాయంలో వచ్చే నష్టానికి సబ్సిడీ లభిస్తుంది. లేనిచో ఈ సౌకర్యం

శ్రీ వాల్‌చంద్ శ్రీనివాసరావు

సమష్టి జీవనం

భూమిని జాతీయం చేయడమే కిబుట్టుల లక్ష్యమైఉన్నది. ఉత్పత్తి సాధనము గావ్యవహరించవలసినది మనుష్యుడు సంఘజీవి. పనిచేయాలి. శక్తిసామర్థ్యాలు పరిశీలించి క్రమించి తన అవసరాలు తీర్చుకొనాలి. పేద ధనికుడు అందరికీ ఒకటి రెండేసి గదులు ఇస్తుంది. పారిశుద్ధ్య సౌకర్యాలు ఉంటాయి. ఒకవేళ కుర్రతో విడిగా ఇండ్లలో ఉంటారు. తమకు తల్లి దండ్రులనుండి లేక ఇతరులనుంచి లభించిన డబ్బును స్వయంగా దాచుకొనడమో లేక సమష్టి కోశాగారంలో ఉంచడమో చేస్తారు. అంతటా కలసి కట్టుతనం కన్పిస్తుంది.

సమర్థత విజ్ఞానం సమానత్వభావం వల్లఉత్పత్తిఅభివృద్ధిచెందగలదు. ఇజ్రాయిల్‌లో మహిళకు ఆర్థికంగాఒకరిపై ఆధారపడవలసిన అవసరం లేదు. ఇజ్రాయిల్ మహిళకు ఆర్థికదాస్యం లేదు. స్వయంగా పనిచేస్తుంది. ఆమె పిల్లలపోషణ విద్యాబోధన భారాన్ని కిబుట్టు వహిస్తుంది. పిల్లలపోషణ విద్యాబుద్ధులుగరపడంలో పేతల్లిదండ్రి కిబుట్టు అంత శ్రద్ధను కనబరుస్తారని చెప్పలేను. అవి అంత చక్కగా నడుపబడుతున్నవి. తొలినుండి ఒంటరిగా కాక సమష్టి జీవనమే బాలురకు నేర్పబడుతుంది. అట్టి వాతావరణం కల్పింపబడుతుంది. కిబుట్టు చక్కని కమతశక్తిగా యుతమైన జీవితాన్ని గ్రంపుతున్నది. పిల్లలందరు ఒకమంచి గృహంలో ఉంచబడుతారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఇట్టిగృహాలకు పంపడానికి ఆర్థిక కారణాలుగూడా తోడ్పడతాయి. పిల్లలమందిరాలలో తినడానికి భయపడ్డు

హ్యూలెట్స్ మిక్స్చర్
భోజనానంతరం కలిగే కడుపు నొప్పిని పూర్తిగా పోగొడుతుంది
సి.జె. హ్యూలెట్ & సన్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
86/A. చైనీయుప్పు నాయక్ స్ట్రీట్, మద్రాసు-3
IWT CIH-1122

మీ కోర్కెలు కొనసాగించును!

ఇప్పుడు మీరు విచారించనవసరములేదు. మీ సమస్యలు పరిపక్వమునకు వచ్చి కోరిన ప్రకారము ఫలితము నిచ్చును. క్లిష్ట పరిస్థితులలో ప్రశాంతముగా వుండండి. ఈ వింతైన ఉంగరము మీ చేతికి ధరించుటవల్ల ఎటువంటి కఠిన మనస్సుగల వారైనను పేరు తలచినంత మాత్రమున మీకు స్వాధీనమయ్యెదరు. ఎంతటి దూర ప్రదేశమునన్నను స్త్రీ లేక పురుషుడు మీ సమీపమునకు వచ్చెదరు. ఎంతటి కఠిన సమస్య మరియు శత్రుత్వము వశీకరణ మరియు మీ అభిరుచికి తగిన పురుషుడు లేక స్త్రీని వివాహము చేసుకొనుట మున్నగు విషయముల పరిష్కారమునకు తగియున్నది మరియు మీ వ్యవహారములు, పరీక్ష, వ్యాపారము మున్నగు జీవిత సమస్యల విజయవంతముగాచేయు వరప్రసాది. దుష్టగ్రహములు తొలగిపోవును. అదృష్టము మిమ్ముల వరించి జీవితాంతము పరకు సుఖముగా వుంచును. ప్రశాంతత, పురోభివృద్ధికి తోడ్పడు యీ ఉంగరము వెల రు. 1/15- ప్రత్యేకమైనది రు. 3/- మరియు ప్రత్యేకశక్తి గలది రు. 3/15- ఇది విద్యుత్ మెరుపు వంటిది. కోర్కెల నెరవేర్పని యెడల డబ్బు వాపసు.

Raj Jyotishi Pt. Devdutt Shastri Tantrik [G. P. H.]
JULLUNDUR CITY [Pb]

క్రికెట్

భారతదేశంలో పర్యటించనున్న పాకిస్తాన్ క్రికెట్ జట్టు ఈనెల 16వ తేది బొంబాయికి చేరుకున్నది. జట్టులోని క్రీడాకారులు:- శ్రీయుతులు ఫజల్ అహమద్ (నాయకులు) ఇంతియాజ్ అహమద్, అలిముద్దిన్, ఇజాజ్ భట్, హనిఫ్ మహమ్మద్, హసీబ్ హసన్, ఇనేతేకాబ్ ఆలమ్, మహమ్మద్ హుస్సేన్, మహమ్మద్ ఫరూక్, మహమ్మద్ మునాఫ్, ముస్తాక్ అహ్మద్, నసీమ్-ఉ-ల్-గని, సీద్ అహమ్మద్, సుజాఉద్దిన్, వల్లీస్ మతియాస్, జాఫర్ అల్ భాఫ్. ఈ జట్టువెంట డాక్టర్ జహాంగీర్ ఖాన్ మేనేజరుగా వచ్చారు.

పూనాలో జరిగిన పాకిస్తాన్, అఖిలభారత యూనివర్సిటీలజట్టు పోటి "డ్రా" అయింది. మొదటి ఇన్నింగ్స్‌లో పాకిస్తానుజట్టు బ్యాటింగులో విశేషప్రజ్ఞను చూపించి నాల్గు వికెట్లనష్టానికి 536 పరుగులుచేశారు. అందు శ్రీయుతులు ముస్తాక్ అహమద్, వాలిస్ మతియాస్ సెంచరీలు చేశారు. యూనివర్సిటీలజట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 327 పరుగులుమాత్రమే చేశారు. రెండవ ఇన్నింగ్సులో పాకిస్తాను నాలుగు వికెట్ల నష్టానికి 119 పరుగులుచేశారు. యూనివర్సిటీలజట్టు రెండవ ఇన్నింగ్స్‌లో చివరిరోజున విరామానంతరము విక్రమ్ విశ్వవిద్యాలయమునకు చెందిన శ్రీ భగవాన్ దాస్ ప్రతిభ చూపించుటచే ఈపోటీ "డ్రా"అయింది. పాకిస్తానుజట్టుతోఆడనున్న టెస్టుపోటీల భారతజట్టునాయకులు శ్రీ నారీ కంట్రాక్టరు వారి ఆటను తిలకించారు వీరు తమజట్టును అదుపులోపెట్టుకుని విజయములు సాధించగలరని తలంచుదాము.

డిసెంబరు 2 నుంచి 7వ తేదీవరకూ బొంబాయిలో జరుగు మొదటి టెస్టుపోటీలో పాల్గొను భారతజట్టును ఎన్నికచేయుటకై భారతదేశం నలుమూలలనుంచి మొత్తం 27 గురు క్రికెటు యోధులను బొంబాయికు పిలిపించారు. అందు హైద్రాబాదు నుంచి శ్రీయుతులు యల్. జయసింహ శ్రీ అబ్బాస్ అలీబేగ్ కూడా కలరు.

నిజాంద్రాబాదు రైల్వే మైదానంలో జరిగిన దక్షిణమండల రంజీ ట్రోఫీ పోటీలో హైద్రాబాదుజట్టు, ఆంధ్రను సునాయాసంగాఓడించివేసింది. ఆంధ్రా క్రికెటు సంస్థలోని భేదాభిప్రాయములు పోలేదు. రెండుజట్లుగా హైద్రాబాదు విచ్చేశారు. ఇది ఆంధ్రులకే తలవంపు. హైద్రాబాదుమొదటి ఇన్నింగ్స్ ఎనిమిది వికెట్ల నష్టానికి 402 పరుగులు చేసింది. ఆంధ్రా మొదటి ఇన్నింగ్స్ 114. రెండవ ఇన్నింగ్స్ 196 మాత్రమేచేసింది. హైద్రాబాదు జట్టులో శ్రీయుతులు అబ్బాస్ అలీబేగ్, జయసింహా, పద్మనాభం బాగా ఆడారు.

వళ్ళిమ మండలపోటీలో బరోడా, సౌరాష్ట్రను ఇన్నింగ్స్ తేడాతో ఓడించివేసింది. దక్షిణమండల మరొక పోటీలో మద్రాసు, కేరళజట్టు ఆడగా "డ్రా" అయింది.

హాకీ

సింహళం స్త్రీల హాకీజట్టు పర్యటన భారతదేశంలో పరిసమాప్తియింది. వారు ఆడిన అయిదు టెస్టుపోటీలలోనూ ఒక్కటిమాత్రమే గెలుచుకొన్నారు. మిగిలిన నాల్గు మ్యాచిలనూ భారత్ గెలిచింది భోపాల్‌లో జరిగిన నాల్గవ టెస్టుపోటీలో సింహళమును 1-0 గోలులతోనూ, నాగపూర్‌లో జరిగిన ఐదవ టెస్టుపోటీలో 4-0 గోలులతోనూ ఓడించివేసింది.

వెయిట్ - లిఫ్టింగ్

19వ నేషనల్ బరువునెత్తు పోటీలున్నూ మరియూ పదకొండవ "భారత్ శ్రీ" దేహసౌష్టవం పోటీలు ఎర్నాకులంలో 1961 ఫిబ్రవరి 16వ తేదినుండి 19వ తేది వరకూజరుగును.

బాస్కెట్ - బాల్

పాకిస్తాను వైయమ్ సి ఏ బాస్కెట్-బాల్ జట్టు భారతదేశ పర్యటన ముగించుకుని తమ దేశం తిరిగివెళ్ళారు. చివరిపోటి ఢిల్లీతో ఆడగా 61-65 పాయింట్లతో ఓటమి సంభవించింది,

కబాడీ

ఈనెల 16వ తేదీన జరిగిన హైద్రాబాదు కబాడీ సంస్థ సర్వసభ్య సమావేశములో ఎన్నికయిన కార్యనిర్వాహకవర్గం:- శ్రీ పి.వి.జి రాజు (అధ్యక్షులు) శ్రీయుతులు వి.కె.వాయక్ విద్దాసద్ అలీ (ఉపాధ్యక్షులు) శ్రీ ఓంకార్ ప్రసాద్ (కార్యదర్శి) శ్రీయుతులు జె. శంకర్ కె. హరిదర్శన్ (సహాయ కార్యదర్శి) శ్రీ ఫకీర్ అహమద్ (కోశాధికారి).

ఫుట్ - బాల్

బొంబాయిలో జరుగుచున్న రోవర్స్ కప్ ఫుట్-బాల్ పోటీల ఫలితాలు:- యల్. ఆర్. డి. బెంగుళూరుజట్టు, పటిష్ఠమయిన భారత నౌకాదళం జట్టును 1-0 గోలులతోనూ, మోహన్ బాగన్ జట్టు, హైద్రాబాదు సెంట్రల్ పోలీస్ లైన్సు జట్టును 2-1గోలులతోనూ, మద్రాసు ఇంజనీరింగు గ్రూపు (బెంగుళూరు) బొంబాయి జూనియర్స్ ఎలెవన్‌ను 5-0 గోలులతోనూ, ఆంధ్రప్రదేశ్ పోలీసు జట్టు విజయ్ కంటోన్మెంటును 3-1 గోలులతోనూ, తూర్పుబెంగాల్ జట్టు పశ్చిమరైల్వేజట్టును 4-0 గోలులతోనూ, కాలైక్కుళ్ళక్లబ్ (బొంబాయి) యల్.ఆర్.డి. బెంగుళూరును 2-0 గోలులతోనూ (రెండవసారి అడగా) గెలిపొందినవి.

టేబుల్ - టెన్నిస్

ఈ రోజునే 28వ నేషనల్ టేబుల్ టెన్నిస్ పోటీలు హైద్రాబాదులో ప్రారంభమవుతున్నాయి. ఫతేమైదానంలో దీనికొరకు ప్రత్యేకముగా క్రీడాంగణం ఏర్పాటు చేయబడింది. పురుషుల పోటీలలో 18 జట్లు, స్త్రీల పోటీలలో 17జట్లు, బాలురపోటీలలో 16 జట్లు పాల్గొననున్నవి. పురుషులలో శ్రీ కె. రామకృష్ణ (హైద్రాబాదు) స్త్రీలలో మీరా పనర్ జానం (హైద్రాబాదు) బాలురలో శ్రీయుతులు జి.యస్. వినోదరావు (ఆంధ్ర) ఎవి మోహనరావు (హైద్రాబాదు) లను"సీడ్"చేశారు. ఈపోటీలన్నియూ ఉదయమునుండి ప్రారంభమై రాత్రికి అంతమగును.

వాలీబాల్

రష్యా -వాలీ-బాల్ జట్టు భారతదేశం పర్యటించనున్నది. భారతదేశంలో మొదటి టెస్టుపోటీ ఢిల్లీలోనూ, రెండవది అలహాబాదులోనూ, మూడవది కలకత్తాలోనూ ఆడనున్నది.

హైద్రాబాదులో రాష్ట్ర వాలీబాల్ లీగ్ పోటీలు ప్రారంభమయినవి. ఆంధ్రాపోలీస్ జట్టు హైదరాబాదుజైల్. యమ్. సి. ఏ జట్టును 15-14; 15-2 గేములతో ఓడించివేసింది.

బ్రిడ్జ్

ఇండోర్‌లోజరుగుచున్న నేషనల్ బ్రిడ్జిపోటీలలో హైద్రాబాదు జట్టు వెనుకంజవేసింది ఉత్తరప్రదేశ్ హైద్రాబాదును ఓడించింది. ఆంధ్రజట్టు గొప్ప ప్రతిభను చూపించుచున్నది ఆంధ్ర, మధ్యప్రదేశును ఓడించి బొంబాయితో "డ్రా" అయింది. హైద్రాబాదుకూడా ఢిల్లీతో ఆడగా "డ్రా" అయింది.

క్రీడాకారునిపరిచయం

శ్రీ చెరుకూరి రామయ్య:-జననం 1929. కృష్ణాజిల్లాలో వాలీబాల్ ఆటలో వీరిని గురించి తెలియనివారు ఆంధ్రాలోఅరుదు. ఎదుటివారి దెబ్బలను నెట్టువద్దనే ఆపడం వీరి ఘనత. నాలుగయిదు సంవత్సరములుగుంటూరు హిందూ కళాశాలలో చదివి, కాలేజిజట్టుకు నాయకత్వం వహించి అనేక పెద్ద పోటీలలో గెలుపొంది, కాలేజికి కీర్తి తెచ్చారు గుంటూరు ఎమచూర్ ఎథ్లెట్సుజట్టుకు నాయకత్వంవహించి పరరాష్ట్రాలలో కూడా ఆడి అనేకవిజయాలు సాధించారు. వీరుకబాడీ, బాస్కెట్-బాల్ ఎథ్లెట్స్‌లోకూడా నేర్పరులు. అఖిలభారత వాలీబాల్ జట్టులో ఎన్నికయిన మొదటి ఆంధ్రులు వీరే. 1954 వ సంవత్సరం ఆంధ్రజట్టుకు నాయకత్వం వహించారు. 1959లో కూడా ఆంధ్రజట్టులో నేషనల్ పోటీలలో పాల్గొన్నారు. ప్రస్తుతం వీరు నిజామాబాదు, వర్నిగ్రామంలో నివసిస్తున్నారు.

-[ఏకా]

"బంగారు పిచుక"

మా బోండాంకి ఒక్కొక్క వారం ఒక్కొక్క కోరిక కలుగుతూ వుంటుంది.

"ఈ వారం, అన్నయ్యా, ఒక నాటిక వినాలని వుంది" అన్నాడు.

"పిల్లల నాటికలు వినాలంటే రేడియోలో ప్రసారంచేస్తూ వుంటారు వినవోయ్ తమ్ముడూ" అన్నాను. రేడియో టక్కున త్రిప్పాడు. ఒక బాలానందం చిట్టి నాటిక వినిపించింది ఇలాగ—

(కావ్ కావ్ కాకి అరుపు)
1 గొంతు: కాకి కాకి
2 గొంతు: ఏమి కాకి
1 గొంతు: నల్ల కాకి
(చిక్ చిక్ పిచ్చుక అరుపు)
1 గొంతు: పిచిక పిచిక
2 గొంతు: ఏమిపిచిక
1 గొంతు: బంగారు పిచిక
కాకి పిచికా ఒకజాడు
కొమ్మమీద కలిశాయి

÷ ÷ ×

కాకి: పిచికనేస్తం, పిచికనేస్తం ఏమిచేస్తున్నావ్?
పిచిక: గూడు కట్టుకుంటున్నాను.
కాకి: దేనితో గూడు కట్టుతున్నావు?
పిచిక: గడ్డితో
కాకి: గడ్డెక్కడిదీ?
పిచిక: పొలంలో కెళ్ళాను—
గడ్డి తెచ్చాను.
గడ్డి తెచ్చి నేను
గూడు కట్టాను.
కాకి: ఓహోహో! గడ్డిగూడా?
పిచిక: నీదో?
కాకి: నాది ఇటికలగూడు!
పిచిక: నీకు ఇటిక లెక్కడివి?
కాకి: రాజుగారిచ్చారు.
రాజుగారి ఇంట
రాగాలుతీస్తే
రాజుగారిచ్చారు
రంగైన ఇటిక
పిచిక: సరేగాని, నాఇంటికి నువ్వు ఒకసారి వస్తావా?
కాకి: నీ ఇంటి కా! ఛీ ఛీ! గడ్డి ఇంటికా?
పిచిక: నాగడ్డి గూడు మెత్తగా వుంటుంది కాకినేస్తం! ఒకసారి రావూ?
కాకి: నేను రాను.
పిచిక: పోనీ! ఇనీంటికి నేను రానా?
కాకి: సరేలే, చూద్దాం.
కాకినేస్తం కావ్ కావ్ అంటూ తన గూటికి వెళ్లిపోయింది. పేద పిచిక తన బీద గూటిలో తలదాచుకుంది. ఇంతలో ఆ రాత్రి గాలీవానా వచ్చింది.

(గాలీవానా శబ్దం)
పిచిక: అయ్యో!అయ్యో!నాగూడు ఎగిరిపోయింది! నాగూడు కూలిపోయింది. నేను తడిసిపోతున్నాను.....
చలి, చలి, చలి.....అయ్యో!
ఎలాగ? కాకినేస్తం దగ్గరికి వెళ్తాను.

(తుర్‌ర్‌ర్)
పిచిక: కాకినేస్తం! కాకినేస్తం!
కాకి: ఎవరు?
పిచిక: నేనూ, పిచికను. వర్షంలో తడిసిపోతున్నాను. తలుపు తియ్యవూ?
కాకి: పోపో! ఇప్పుడు కాదు. నేను వంటచేసుకుంటున్నాను. కాస్తా ఆగు.

(కాస్తా ఆగి)
పిచిక: కాకినేస్తం! కాకినేస్తం! తలుపు తియ్యవూ! తడిసిపోతున్నాను.
కాకి: ఇప్పుడు వీలులేదు. నేను భోజనం చేస్తున్నాను.
పిచిక: అయ్యో! నేను తడిసిపోతున్నాను. దయలేదూ?
కాకి: నీకు చెప్తే వినబడదూ! వీలులేదు. పో!

(కొంచెం ఆగి)
పిచిక: కాకినేస్తం! ఈసారైనా తలుపు తియ్యవూ! తడిసి ముద్దయిపోతున్నాను.
కాకి: ఇప్పుడు వీలులేదు. నేను చెప్పగా నిద్రపోతున్నాను. పో! నేను తలుపు తియ్యను పో!
పాపం! ఆ పిచికమ్మ నగ్నంలో తడుస్తూ ఎలాగో ఆ రాత్రి గడిపింది. ఆ మర్నాడు పొద్దున—
1 గొంతు: అలసి సొలసిన పిచిక ఏటి ఒడ్డును చేరి ఇసుకలో ఒక చిన్ని గొయ్యితీసింది.
2 గొంతు: చిన్నగొయ్యి తీసింది. చిన్న ముత్యాలహారం దొరికింది.
1 గొంతు: పెద్దగొయ్యి తీసింది పెద్ద రత్నాలహారం దొరికింది.
2 గొంతు: బాలెడు గొయ్యితీసింది బాలెడు బంగారం దొరికింది.
1 గొంతు: పిచికమ్మ కట్టింది బంగారు గూడు బంగారు గూటిలో బజ్జుకున్నాని. × ×
కాకి: కావ్ కావ్ కావ్
పిచిక: ఎవరదీ?
కాకి: నేనూ! కాకిని! తలుపు తియ్యవూ
పిచిక: ఇదుగో తీస్తున్నా! రా [illegible]
కాకి: నీ ఇల్లు ఎంత బాగుందో! పిచికనేస్తం! నీకింత బంగారం ఎక్కడిదీ?
పిచిక: గోతిలో దొరికింది.
కాకి: ఏ గోతిలో?
పిచిక: ఇసుక గోతిలో
కాకి: ఏ ఇసుక?
పిచిక: ఏటి ఇసుక.
కాకి: ఏ యేరు?
పిచిక: పెలయేరు
కాకి: ఓహో! అక్కడా! అయితే వెళ్తాను.
పిచిక: కాకినేస్తం. ఎక్కడికీ! రా రా!
ఫలహారం తిని మరీ వెళ్ళు
కాకి: నాకు నీ ఫలహారం ఒద్దు. నాకు ముత్యాలహారం కావాలి నాకు రత్నాలహారం కావాలి నాకు బంగారు కడ్డీలు కావాలి.

కావు కావు కావు
1. గొంతు: కాకమ్మ వెళ్లింది పెలయేటి దరికి ఆశతో చేసింది కాసత గొయ్యి
2 గొంతు: చిన్నగొయ్యి చేసింది.
1 గొంతు: చిన్న తేలు కుట్టింది
2 గొంతు: పెద్దగొయ్యి చేసింది
1 గొంతు: పెద్ద పాము కరచింది
(బుస్ బుస్)
(కావు కావు)
1 గొంతు: కాకమ్మ ఏడుస్తూ పరుగో! పరుగు!
మా బోండాం శ్రద్ధగా విన్నాడు బాలానందం నాటిక.

*అన్నయ్య

జగత్ప్రభ్యాతినందిన
శతమూలికాదివేవ్యాము
లోహాభ్రకసిందూరము 40 రోజులకు, రు/20-
మేహపొడ, సుఖవ్యాధులచే కలుగు బగ్గె మచ్చలు మాన్పి రక్తము శుభ్రపరచి, బలము, నరములపటుత్వము, పుష్టి కలిగించును. స్త్రీలఋతుబాధలు, నెప్పి నష్టసంతానము మాన్పి సంతానము కలిగించును.
శాస్త్రీయమైన ఆయుర్వేదౌషధములు లభించును
శ్రీ భుజంగరాజైవ్వద్య శాల
తాళ్లరేవు (పోస్టు) తూర్పుగోదావరి జిల్లా.

సీరియల్ | నివేదన | నవల

* శ్రీ పోరంకి దక్షిణామూర్తి *

8

ఆరోజు మధ్యాహ్నంనుంచీ పొగలూ, సెగలూ కక్కుతూ ఉన్న నరసింహంగారికి ఆమాటలతో అగ్గిమీద గుగ్గిలం పడ్డట్లయింది!

పైమీది తుండుగుడ్డ వినురుగా మంచంమీదకు గిరవాటేసి కుర్చీలో కూలబడ్డారు.

కాళ్లు కడుక్కోవడంకోసం లక్ష్మీదేవి తెచ్చిపెట్టిన నీళ్ళ చెంబు వైపు చూడనేలేదు.

గోపాలావు గదిలోనుంచి బయటకు రాలేదు.

లోపలి గుమ్మానికానుకుని శాంతమ్మగారు నిల్చునే ఉంది.

తీరా ఆసేళాక నాలిక కొరుక్కున్నాడు గోపాలావు. నాన్నగారి తత్వం తనకి తెలియందికాదు. అయితే కొన్ని సందర్భాల్లో ఆయన ఓర్మి ఎరిగినదే! అందుకే యిప్పటికి తను ధైర్యంచేసి ఆనగల్గాడు. తమ్ముడు తన మాట ఎలాగా వినడు. ప్రయత్నించికూడా తను విఫలుడవవలసి వచ్చింది. అల్లాగని, నాన్నగారివరకూ వెళ్లకుండా ఉపేక్ష చేసినట్లయితే పరిస్థితి చేతులు దాటిపోవచ్చు. పరిణామాలు ముందు ఊహించకపోలేదుకానీ ఆయన యింతగా బాధపడతారని అనుకోలేదు. ఒకవిధంగా అది మేలే అయినా ఉన్నసంగతి తెలియజేయటంలో తన తప్పు లేకపోయినా, ఎందుకో నాన్నగారి ఎదుటకు రావడమంటేనే భయమేసింది. అలాగే దొడ్డివైపు బ్రహ్మచెముడు డొంకని చూస్తూ కూర్చుండిపోయాడు గోపాలావు.

ఆయన కళ్ళలోకి చూడ్డానికే ధైర్యంలేని శాంతమ్మగారి పెదవులు విడి మాటరావడమే కష్టమయింది.

తలుపు చాటున నిలుచొన్న లక్ష్మీదేవి ఊపిరితీసుకోవడమే మరిచి పోయింది.

ఈమధ్యలో ఒక్కసారిమాత్రం ఓరకంటితో గుమ్మంవైపు చూసి చిగురుగా తలత్రిప్పుకున్నారు నరసింహంగారు.

చెప్పులు వీధిలో విడిచి లోపలికొచ్చాడు సుబ్బన్న.

"ఒచ్చినాదండి".

వింటూనే హోమజ్వాలలా లేచారాయన.

ఆదివచ్చి చెరుకు చెరుగ్గా తలుపు కానుకుని నిల్చుంది.

"దండమండయ్యా!"

ఆయన వినిపించుకోలేదు.

యాభైయేళ్ళు కొంచెం ముడుచుకొన్న శరీరం. ఆవయస్సులోకూడా నిగారింపుతగ్గని వన్నె దానిది.

రెండు క్షణాలదాకా ఆయన ఏమీ మాట్లాడలేదు.

అంత గోప్పిమనిషి బలవంతాన కంఠం నిగ్రహించుకోవడమూ ఉన్నది.

ఎత్తిఎత్తనట్లు తలఎత్తి, ఎవరితోనో అన్నట్లు అన్నారు.

"పిల్ల పెళ్ళెప్పుడే?"

ఆమాటతోకాని దానికి ఊపిరి ఆందలేదు.

అసలు నరసింహంగారి పేరులోనే అంతఉంది. ఎప్పుడూ ఒకరి విషయంలో కలుగజేసుకునేవారు కారు. అతనికి తాళ్లై [illegible] లెత్తుమాట అనలేరు. ఆపరిస్థితికి తనని రప్పి [illegible] ఆయన తనని రప్పించారనడంకంటే [illegible] కలిగిన భయం ఒక్కమాటలో విడిపోయింది. ధైర్యమూ వచ్చింది. తనలోటి దీనురాలి విషయం ఇంతటి దయతో తెలుసుకుంటున్నందుకు ఆయనమీద గౌరవం కూడా కలిగింది.

సుబ్బన్నా శాంతమ్మ దానిపైకే చూస్తున్నారు. లోపల గోపాలావూ, తలుపుచాటున లక్ష్మీదేవికూడా కొత్తగా వచ్చిన మనిషివైపు మళ్లీగాడుసి తప్పుకుని చెవుల్లో నీళ్ళు పెట్టుకున్నారు.

"ఏంపెళ్ళోనండయ్యా! దానిబతుకు, నాబతుకూ ఒక్కటేనన్నా దండి!"

విన్నవాళ్ళంతా ఒక్కడుగు వెనక్కి జేసిచూశారు.

తేరిపారిచూస్తున్న నరసింహంగారిలో ఎక్కడో అట్టడుగునదాగున్న ఆర్ద్రత ఒక్కసారి చలించింది.

ఆజవాబు ఎంత దీనంగాఉన్నా చాలా పెడసరంగా ఉన్నట్లుతోచింది సుబ్బన్నకి. అయ్యగారు "ఊఁ!" అంటే ఏంతపనయినా చేసేట్టు చూశాడు దానివైపు.

"ఈడొచ్చిన పిల్లని అల్లా ఎంత కాలంఉంచుతావు మరి?"

"ఆ అదుగుట్టవుగోసవేఁ యీకళ్ళల్లో పేనాలు పెట్టుకున్నాను కాబూ!"

"అయితే? అంతదాకా ఊరిమీదొదుల్లావా?" అని నరసింహంగారు నిలదీసి అడిగారు.

అది మాట్లాడలేకపోయింది.

"దానికాత బాగుంటే ఓకసేత మాకెందుకు పడాలిసొస్తాదయ్యా!" ఆత్మాభిమానమూ, జాలీ!

రెప్పల్లోంచి రాలబోయే నీళ్లని బొంగుతో ఆపుకుంటూనే వెనక్కి తిరిగింది.

చరాచరా నడిచి వెళ్లిపోయింది.

"అవును! వాడికాత బాగుంటే దాన్నిందు కనాల్సొస్తుందీ?"

ఆ మాటలు పైకేఅనడంతో గోపాలావు నాన్నగారిదగ్గరికొచ్చాడు.

"తమ్ముడుతో మళ్ళీ చెప్పిచూస్తాను నాన్నా!"

"ఏం అవసరంలేదు! వాడికెల్లా బుద్ధిచెప్పాలో నాకుతెలుసు." అంటూ చెప్పులు తొడుక్కుని బయటకు వెళ్లిపోయారు. ఎవ్వరూ ఏమీ అనలేకపోయారు.

గుమ్మంవైపుకు రావడంతో ఉన్న లీడీపీకి గుప్పుగుప్పున రెండు దమ్ములాగి పారేసి నాన్నగారి చెప్పులు గుమ్మంలోపల కనిపించకపోవడంతో ధైర్యంగా లోపల అడుగుపెట్టాడు శంకరం.

గోపాలావు పొలంవైపు వెళ్ళాడట. శాంతమ్మగారు చెరువుకి నీళ్లకి వెళ్లిందట. లక్ష్మీదేవి దీపపుబుడ్లు తుడుస్తూ వసారాలో కూర్చునిఉంది.

"వంట అయిందావదినా?"

"ఆ."

"మధ్యాన్నంనించి ఆకలి దంచేస్తోంది. ఆవకాయవేసి, పిడికెడన్నం పెట్టావంటే నీపేరు మార్చేసి కాశీ అన్నపూర్ణమ్మ అనిపిలుస్తాం!"

"నాపేరుకేంకానీ, అమ్మగారు మడికట్టుకుని వండినఅన్నం నేనెలా ముట్టుకుంటాను?"

"పోనీ, పొడిఅన్నం ఉన్నాచాలు! మజ్జిగపోసుకొని తినేస్తాను. అర్జంటు!"

"అమ్మగారు వచ్చేవరకూ ఆగరాదటయ్యా?"

"ఆఁ! అవిడ యిప్పుడెక్కడొస్తుంది వదినా! ఏ కల్లూరి సుబ్బమ్మగారో కనిపిస్తే ఓపట్టాన వదుల్తుందనా? తొందరగా పెట్టెయ్యి నేను మళ్లీపోవాలి."

"వెళ్లిపోవాలా! ఎక్కడికీ?"

వణికినవ్వు తెచ్చుకున్నాడు శంకరం.

"ఇంత వెర్రిదానివేమిటి వదినా! భోజనం చెయ్యగానే ఎక్కడికెడతానో నీకు మాత్రం తెలీదూ? ఒక్క దమ్ములాగి వచ్చేస్తాను".

లాంతరు తుడుస్తున్న లక్ష్మి అలాగే తేరిపారి చూస్తున్నది. ఘటుక్కున శంకరం వదినకెదురుగా కూర్చొని చేతిలో లాంతరు లాక్కున్నాడు.

"ఈరోజుకి దీపాలు నేను తుడిచి పెడతా కానీ, నువ్వు మాత్రం అన్నం పెట్టవమ్మా!"

ఆమెలేచి నిలుచొంది.

"ఇప్పటికయినా నీ ఆగడాలు మానవుటయ్యా? చిన్నతనం కదా అని మేము మనస్సులో పెట్టుకొని ఉన్నాం. ఇప్పుడు నాన్నగారికికూడా తెలిసిపోయింది. మధ్యాహ్నంనుంచి మండిపడుతున్నారు. ఆయనకంత కోపం తెప్పించడం ఎందుకు చెప్పు?"

"అందుకే యీరోజున త్వరగానే వచ్చేశాగా! ఇంకెప్పుడూ పొద్దుపోయి యింటికి రాను. సరేనా?"

"ఏమిటోనయ్యా! నీ పరిస్థితి చూస్తే నాకు చాలా భయంగా ఉంది. నాన్నగారు దాని తల్లిని పిలిపించి నానా మాటలూ అన్నారు".

"ఎవరి తల్లిని వదినా?"

"అంత్తా తెలియాక యింకా దాపరికమెందుకయ్యా?"

"నీదగ్గిర నేనేం దాచానొదినా?"

"రేపట్నించి రాత్రిళ్ళు ఎక్కడికీ వెళ్ళనన్నానుగా! త్వరగా అన్నం పెట్టుమరి".

లక్ష్మీదేవి లోపలికి వెళ్ళిపోయింది. శంకరం దీపాలు వెలిగించి వంట గదిలోకి పెద్ద దీపం తీసుకుని వెళ్ళాడు.

అప్పటికింకా కనుచీకటి ఉంది.

శంకరం భోజనం పూర్తి అయేవరకూ శాంతమ్మగారు చెరువునుండి రాలేదు. గోపాలావుపొలంనుంచీ రాలేదు. నరసింహంగారి చెప్పుగుమ్మంలో కనిపించలేదు.

"ఒక్క నిముషం యిలావచ్చి తలుపేసుకో వదినా!" అన్నాడు శంకరం.

గోడవక్క గుమ్మంలోనుంచి వసారాలోకి వచ్చింది లక్ష్మీదేవి.

"ఎక్కడికీ వెళ్ళనని యిప్పుడే అన్నావు కదుటయ్యా?"

"అవునొదినా. ఈ ఒక్కసారికి పర్మిషన్ యియ్యి. ఇక మళ్లీ వెళ్ళనుగా! ఒక్క దమ్ము".

ఆమె ముఖంవైపు చూడకుండానే బీడీ ముట్టించుకుని గమ్మున వెళ్లిపోయాడు.

పల్చని వెన్నెట్లో, పందిరి మల్లెదగ్గర పట్టె మంచం వేసుకుని వెల్లకిలా పడుకుని ఉంది గౌరి. నాలు గేళ్ల సూరిగాణ్ణి పొత్తి కడుపుమీద కూర్చోపెట్టుకుని వూసులాడుతోంది.

"ఏరా సూరిగా! నన్ను పెళ్లి చేసుకుంటావంట్రా?"

"స్సీ! నిన్నా!"

"ఏం? తప్పేంటిరా?"

"నీఅంత పెద్దోణయాక నేనుకుంటా!"

కిల కిలా నవ్వుతూ వాడి జుగ్గలు పుణికింది.

"నువ్వు పెద్దోడివయితాదాకా ఆగాలంటే నేను [illegible] పోనంట్రా?"

"అయితే యేం?"

ఈసారి వొత్తుగా గుండెలమీద పడుకోబెట్టుకుని నుదురు పెట్టుపుంది.

"మరి నాకు కూడెడతావంట్రా?"

"ఓ!"

పొద్దుదగ్గర కుచెళ్లు మునిపళ్ళతో సరిచేసుకుంది గౌరి.

"[illegible]?"

"పెళ్లి చేసుకుంటన్నాగా!"

పునికిక్కని నవ్వుతూ, వాణ్ణి గట్టిగా అదుముకుని ముఖంనిండా ముద్దులు కురిపిస్తూ, వడుముచుట్టూ కితకితలు పెడుతూ, పేళ్ళతో తడుముతూ ఉంటే వాడు ఊఁలోపలికి ముడుచుకుపోతూ నవ్వుతున్నాడు.

ఆ నవ్వులలా ఉండగానే, సుబ్బన్నవచ్చి, మంచం మీదున్న గౌరిని చూశాడు.

"లెగు లెగవోహే!" అన్నాడు.

ఓరగా చూసి, వెకిలిగా నవ్వి, కాళ్ళనడుమ చీర సరిచేసుకుని, పైట సర్దుకుంటూ లేచింది గౌరి.

"సుబ్బన్న దొరగోరు యింత రేతి రేల, యీ యెంపుకి దయినేనేలేవోఁ?"

"నిన్ను సూద్దారని మనుసయినా!"

"గడుసోడివే!"

"నిన్ను మించినోడెవుడే? అబ్బాయి గారిని ఎంట తిప్పుకుంటన్నావుగా!"

"నేనే తిరిగవఁన్నానా సుబ్బన్నా?"

"స్సీ! దొంగలం"

"ఇదుగో, సుబ్బన్నా! నోటికొచ్చినట్టు మాటాడెవంటే చెవులు గుంజలాగేత్తాను చూసుకోమరి!"

"నీ తాతమ్మ దిగిరావాలెహే!"

"ఒత్తా దొత్తాది. నీమాతా పళ్లు సరిచూసుకోమరి!"

"అబ్బాయిగారి మొగంచూసి ఊరుకుంటన్నా కానీ, నీఓళ్ళు చితకబాడద్దంటే?"

"ఈ మొగవేఁ?"

"ఏంటే, కూత్తన్నావ్?" అంటూ సిగపట్టుకుని గుంజబోయాడు. ఇంతలోకే సూరిగాడొచ్చి వాడికాళ్లు చుట్టేసి రక్కడం ప్రారంభించాడు. నెత్తిమీద రెండు జెల్లలు కొట్టడంతో ఏడుస్తూ వెళ్ళిపోయాడు వాడు.

"ఇదుగో గయారీ! ఇప్పుడే చెబుతన్నా! చిన్న బాబు కోలికి నువ్వు పోయావంటే కాళ్ళూ, నేతులూ యిరగ్గొట్టి పెద్ద చెర్లో పాతేత్తా! అయ్యగారు ఊఁ, అంటేసాలు, ఉన్న పాలాన్ని రగతంతాగుతా!జాగరత."

"పోపోయెహే! నీలాటి వెంనగోళ్ళని లచ్చమందిని చూశా! అందరూ కవుర్లు పెప్పేటోళ్లేకాని, మూతిమీద మీసవున్నవోడెవడూ నా ఒంటిమీద సెయొయ్యలేదు. సిన్న బాబు మాటాడితే నీక్కడుపుడుశేం? బాబుకాయన్‌తో ఎటకార వాడితే కాపోడవుతాడా?"

"నీరోజు మూడిందే యీరోల!" అంటూ చెయ్యిపట్టుకుని మెలితిప్పేసరికి, గౌరి గోలపెడుతూ వంకర్లు తిరిగిపోయింది. గుడిసెలోనుంచి దాని తల్లివచ్చి విడిపించినదాకా వాడు పట్టు వదల్లేదు. చేతులు పట్టుకుని బ్రతిమాలుకుంది. కూతుర్ని అదుపులో పెట్టుకుంటానని మాట యిచ్చింది. అయ్యగార్ని మన్నించుమని చెప్పుమంది.

గౌరి యేడుస్తూ గుడిసెలోకి వెళ్లిపోయింది. విజయగర్వంతో సుబ్బన్న తిరిగి పోయాడు.

వసారాలో దీపం చిన్నదిచేసి, మామగారి మంచందగ్గర చెంబుతో మంచినీళ్లుపెట్టి, గదిలోకివెళ్లి తలుపువేసుకుంది. లక్ష్మీదేవి. చంటిపిల్ల హాయిగా నిద్రపోతోంది.

తొలి కోడి కుయ్యగానే శంకరం లేచి కూర్చున్నాడు. గౌరి పెద్దగా ఆవులించి రెండు చేతులతోనూ ఆతని మెడ చుట్టేసి కొద్దినేపటిదాకా అలానే ఉండిపోయింది.

తోటదాటి ఊరుబయటకురాగానే మెల్లిగా చెయ్యి విదిలించుకుని ఆతన్ని సాగనంపింది. శంకరం పడవల రేవువైపు వెళ్ళాడు. ఆతను వెళ్లిన వైపుకే కనుచూపుమేర దాటేదాకా చూస్తూనిలుచుంది. కళ్ళు తడనేదాకా అలా చూస్తూఉండడం యిష్టంలేక వెనక్కితిరిగి యింటికి వచ్చేసింది.

వేననపక్క వేసినట్టే ఉండడంతో లక్ష్మీదేవిఉలిక్కిపడ్డది. గుండెకు అదుటు పుట్టింది! కొద్దిసేపు నూతిదగ్గర నీళ్ళుతోడుతున్న అత్తగారిదగ్గరకువెళ్ళి చేతిలో తాడు తను అందుకుంటు అడిగింది.

"రాత్రి రాలేదా అక్కయ్యా?"

మాట్లాడలేకపోయిందిశాంతమ్మగారు. ఒంటెతో నీళ్ళు తెచ్చి కాగులో పోస్తూఉంటే, అత్తగారి కళ్ళుఎరుపెక్కడం చూసింది లక్ష్మీదేవి.

"కట్టెలు వచ్చిగా ఉన్నాయి. నేను వంటచేస్తాను మీరులోపలికి వెళ్ళండి అత్తయ్యా!"

లేచి గదిలోకివెళ్ళి తలుపులు చేర్లవేసి మంచంమీద వాలిపోయింది శాంతమ్మగారు.

అంతవరకూ వాడుకన్నిస్తేనే పీక నులిమివేసేట్లున్న నరసింహంగారు కాళీగావున్నమంచంవైపు నిర్లిప్తంగాచూసి చెప్పాలేనుకుని వెళ్ళిపోయారు.

గోపాలావు స్నానంచేసి బట్టలుమార్చుకోటానికి గదిలోకి వచ్చే వరకూ శాంతమ్మగారు మంచంమీదనుంచి లేవలేదు.

ఆరోజు వంటప్రయత్నంలోకి అత్తయ్యగార్ని రానియ్యలేదు లక్ష్మీదేవి.

(యింకా ఉంది)

వారఫలములు

శ్రీమదాచార్య రఘునాథ చక్రవర్తి

27-11-1960 ఆదివారమునుంచి 3-12-1960 శనివారమువరకు

గ్రహగతి: మిథునములో కుజుడు - సింహములో రాహువు - తులలో 3 వరకు బుధుడు - వృశ్చికములో రవి- 3 నుంచి బుధుడు- ధనుస్సులో శని, గురు, శుక్రులు- కుంభములో కేతువు- కుంభ, మీన, మేష, వృషభములలో చంద్రుడును సంచరించెదరు.

మేషం:

అశ్విని, భరణి, కృత్తిక 1 పాదము.

ఈవారము ప్రమోదముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. సుఖప్రదమైన కాలము. లాభము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. స్త్రీలాభము ఒనగూడుతుంది. సంతాన యోగక్షేమములు మేలుగా ఉంటవి. కాని ఆరోగ్యము, హాని, కుటుంబ పీడ సంప్రాప్తమవుతవి. 3 వరకు వ్యసనము 3 నుంచి సంతోషము. అశ్విని- రాజకీయ వ్యవహారాటంకము, 29 బంధుదర్శనము అమితాహారభక్షణము, 30 ఇష్టమిత్రగోష్ఠి బద్ధకము. భరణి- నాట్యాది చిత్ర విచిత్రములయందు ఆసక్తి, 30 బంధుదర్శనము భోజనము వల్ల నీరసము, ఇష్టమిత్రగోష్ఠి మత్తు. కృత్తిక- ఆకస్మిక రాజసన్మానము, 30 బంధుదర్శనము సాధుజనసందర్శనము, 1 ఇష్టమిత్రగోష్ఠి విచిత్రవస్తు సందర్శనము.

వృషభం:

కృత్తిక 2, 3, 4 పాదములు, రోహిణి, మృగశిర 1, 2 పాదములు.

ఈ వారము లాభముతో ప్రారంభమై సుఖాంతమవుతుంది. కలహము, భీతి, హాని, దుఃఖము, అనారోగ్యము, విడువని వ్యయము మొదలవుతవి. 3 వరకు ఆభరణప్రాప్తి 3 నుంచి వ్యసనము. 27 వ తేదీ మంచిది. రోహిణి- సంగీత సాహిత్యాది కళలయందు అభిరుచి, 27 ఇష్టమిత్రగోష్ఠి అరణ్యవస్తుప్రాప్తి, 1 బంధుదర్శనము మృదు మధుర పదార్థ భక్షణము. ఇష్టమిత్రగోష్ఠి ఇతరులవలన భ్రమ, మృగశిర- సంగీత సాహిత్య సరస సల్లాపములయందు ఆసక్తి, 27 బంధుదర్శనము ధనవ్యవహారములో ఆలోచన, ఇష్టమిత్రగోష్ఠి వింతవార్తలను వినుట, 1 బంధుదర్శనము దేవతాభక్తి, 2 ఇష్టమిత్రగోష్ఠి ఉల్లాసము.

మిథునం:

మృగశిర 3, 4 పాదములు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదములు.

ఈ వారము వ్యాకులత్వముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. సౌఖ్యప్రదమైనకాలము. ఆరోగ్యము బాగుంటుంది. శత్రువులు సడించిపోతారు. కాని క్లేశము, నిందిగలు, కలహము, ఖేదము సంప్రాప్తమవుతవి. 3 వరకు దరిద్రదశ 3 నుంచి ఆభరణప్రాప్తి. 27, 28, 29 తేదీలు మంచివి. ఆర్ద్ర- మిత్రజన సల్లాపము, 27 బంధుదర్శనము ధనవిషయమై ప్రయత్నము, 28 ఇష్టమిత్రగోష్ఠి అన్యసహాయాపేక్ష, 2 బంధుదర్శనము జ్యోతిష విద్యాప్రవేశగమ. ఇష్టమిత్రగోష్ఠి స్త్రీ సల్లాపము. పునర్వసు - వంచకులైన మిత్రులవల్ల మోసము, 28 బంధుదర్శనము ధనలాభము ఇష్టమిత్రగోష్ఠి సాహస కార్యాదరణము, 2 బంధుదర్శనము నాట్యదర్శనము 3 ఇష్టమిత్రగోష్ఠి స్వేచ్ఛావిహారము.

కర్కాటకం:

పునర్వసు 4వ పాదము, పుష్యమి, ఆశ్లేష.

ఈవారము వ్యయముతో ప్రారంభమై ప్రమోదముతో అంతమవుతుంది సుఖప్రదమైన కాలము. కాని కలహము, హాని, క్లేశము, సంతాపము, చిత్తచాంచల్యము, దుఃఖము సంప్రాప్తమవుతవి. 3 వరకు శుభము 3 నుంచి దరిద్రదశ. 30, 1 తేదీలు మంచివి. పుష్యమి - విచిత్ర వస్తులాభము, 28 బంధుదర్శనము రాజజన సల్లాపము, 29 ఇష్టమిత్రగోష్ఠి శయ్యాభోగము, 3 బంధుదర్శనము మానసోల్లాసము, ఇష్టమిత్రగోష్ఠి వినోదక్రీడాసక్తి! ఆశ్లేష- రాజకీయ వ్యవహారభీతి, 29 బంధుదర్శనము. అప్రియవార్తాశ్రవణము ఇష్టమిత్రగోష్ఠి స్వకార్యానుకూల్యము, 3 బంధుదర్శనము సంగీత సరసల్లాపములు.

సింహం:

మఘ, పుబ్బ, ఉత్తర 1 పాదము.

ఈవారము లాభముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది. సుఖప్రదమైన కాలము. కార్యములు జయప్రదముగా నెరవేరుతవి. సంపద ఎడతెగకుండా ఉంటుంది. కాని పీడ, లోకుల దృష్టిలో తేలికతనము, ఇనుమడించిన భీతి సంప్రాప్తమవుతవి. 3 వరకు వ్యయము 3 నుంచి శుభము. 27, 2, 3 తేదీలు మంచివి. మఘ- ధన విషయమై ప్రయత్నము, 29 బంధుదర్శనము, అప్రియవార్తాశ్రవణము, 30 ఇష్టమిత్రగోష్ఠి, మనోవైకల్యము. పుబ్బ- రాజకీయ వ్యవహార జయము, 30 బంధుదర్శనము, చంచల మనస్సు, ఇష్టమిత్రగోష్ఠి, చపలత్వము. ఉత్తర- రాజకీయ వ్యవహార జయము, 30 బంధుదర్శనము, కఠిన సంభాషణ, 1 ఇష్టమిత్రగోష్ఠి, స్త్రీ వివాద.

కన్య:

ఉత్తర 2, 3, 4 పాదములు, హస్త, చిత్త 1, 2 పాదములు.

ఈ వారము ధనప్రాప్తితో ప్రారంభమై వ్యాకులత్వముతో అంతమవుతుంది. శుభప్రదమైన కాలము. సంతోషము ఎడతెగకుండా ఉంటుంది. సంపద అవిచ్ఛిన్నముగా ఉంటుంది. కాని ఆరోగ్యము, ధననష్టము, హాని, విడువని వ్యయము సంప్రాప్తమవుతవి. 3 వరకు లాభము 3 నుంచి ఇనుమడించిన వ్యయము. 27, 28, 29 తేదీలు మంచివి. హస్త- యత్నీకృత కార్యసాధనము, 27 ఇష్టమిత్రగోష్ఠి, మనః కార్య ప్రయత్నము, 1 బంధుదర్శనము, సత్కథాశ్రవణము, ఇష్టమిత్రగోష్ఠి, మంద వ్యవహారములు. చిత్త- నూతన కార్యనిర్మాణము, 27 బంధుదర్శనము, ధనప్రాప్తి, ఇష్టమిత్రగోష్ఠి శౌర్యము, 1 బంధుదర్శనము, దూర వార్తాశ్రవణము, 2 ఇష్టమిత్రగోష్ఠి, శయ్యాభోగము.

తుల:

చిత్త 3, 4 పాదములు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదములు.

ఈవారము నష్టముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. సౌఖ్యప్రదమైన కాలము. లాభము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. సంపద ఎడతెగకుండా ఉంటుంది. కాని ఆపద, విడువని వ్యయము, క్లేశము, భీతి సంప్రాప్తమవుతవి. 3 వరకు నిర్బంధ పరిస్థితి, 3 నుంచి ఇనుమడించిన లాభము. 2, 3 తేదీలు తప్పక తక్కిన అన్ని రోజులూ మంచి కే. స్వాతి- స్వప్రజ్ఞా కార్యాలోచనము, 27 బంధుదర్శనము, ధన లబ్ధి, 28 ఇష్టమిత్రగోష్ఠి, తొందర పనులు, 2 బంధుదర్శనము, వర్తకజన స్నేహము, ఇష్టమిత్రగోష్ఠి, ప్రియవస్త్రధారణ. విశాఖ- ఆకస్మిక ధనసంపర్కము, 29 బంధుదర్శనము, ధనసంపర్కము, ఇష్టమిత్రగోష్ఠి, కామచింతాక్రాంతి 2 బంధుదర్శనము, వర్తకజన స్నేహము, 3 ఇష్టమిత్రగోష్ఠి, శోభీవిలాసము.

వృశ్చికం:

విశాఖ 4వ పాదము, అనూరాధ, జ్యేష్ఠ.

ఈ వారము ఆనారోగ్యముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది. అదృష్టయోగప్రదమైన కాలము. లాభము ఎడతెగకుండా ఉంటుంది. కాని విరోధము, భీతి, స్థాన చలనము, ఇనుమడించిన హాని సంప్రాప్తమవుతవి. 3 వరకు ఆనారోగ్యము 3 నుంచి నిర్బంధ పరిస్థితి. 30, 1, 2, 3 తేదీలు మంచివి. అనూరాధ- ఆత్మబంధు వైషమ్యము, 28 బంధుదర్శనము, పుణ్యకర్మాచరణ, 29 ఇష్టమిత్రగోష్ఠి, శుచియైన వస్త్రధారణ, 3 బంధుదర్శనము, ధన లాభము, ఇష్టమిత్రగోష్ఠి, శోభీలోలత్వము. జ్యేష్ఠ- ప్రాణమిత్ర వైషమ్యము, 29 బంధుదర్శనము, అధిక వ్యయము, ఇష్టమిత్రగోష్ఠి, ఉత్సాహము, 3 బంధుదర్శనము, ధనలాభము.

ధనుస్సు:

మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పాదము.

ఈవారము లాభముతో ప్రారంభించి ధనప్రాప్తితో అంతమవుతుంది. ఆరోగ్యప్రదమైన కాలము, సౌఖ్యము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. కాని త్రిప్పట, విడువని వ్యయము, కలహము, ఆపద, సంతాపము సంప్రాప్తమవుతవి. 3 వరకు సంతోషము 3 నుంచి ఆనారోగ్యము. 27, 2, 3 తేదీలు మంచివి. మూల- క్రయ విక్రయమూలక ధన లాభము, 29 బంధుదర్శనము, వ్యర్థముగా తిరుగుట, 30 ఇష్టమిత్రగోష్ఠి వృథా శ్రమ. పూర్వాషాఢ- నూతన వ్యాపార ప్రయత్నము, 30 బంధుదర్శనము, పుణ్యకర్మాచరణ, ఇష్టమిత్రగోష్ఠి, చోర భీతి- ఉత్తరాషాఢ- యత్నీకృత కార్యదీక్ష, 30 బంధుదర్శనము, పుణ్యకథాశ్రవణము, 1 ఇష్టమిత్రగోష్ఠి, కలసివచ్చిన పని చెడుట.

మకరం:

ఉత్తరాషాఢ 2, 3, 4 పాదములు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదములు.

ఈవారము వ్యయముతో ప్రారంభమై నష్టముతో అంతమవుతుంది. ఐశ్వర్యప్రదమైన కాలము. లాభము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. ఆరోగ్యము మేలుగా ఉంటుంది. కాని శోకము, పొరపాటు, దుఃఖము సంప్రాప్తమవుతవి. 3 వరకు శత్రునాశము 3 నుంచి సంతోషము. 27, 28, 29 తేదీలు మంచివి. శ్రవణం- మహామహుల మైత్రి, 27 ఇష్టమిత్రగోష్ఠి, ధన వ్యయము, 1 బంధుదర్శనము, నీటికి సంబంధించిన వస్తులాభము, ఇష్టమిత్రగోష్ఠి, శరీర పీడ. ధనిష్ఠ- స్వాధికారాభివృద్ధి, 27 బంధుదర్శనము, ధన నిక్కచ్చి, ఇష్టమిత్రగోష్ఠి, కార్య వైకల్యము, 1 బంధుదర్శనము, శుభవార్తా ప్రసంగము, 2 ఇష్టమిత్రగోష్ఠి, నిర్మల మనస్సు.

కుంభం:

ధనిష్ఠ 3, 4 పాదములు, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3 పాదములు.

ఈవారము సుఖముతో ప్రారంభమై ఆనారోగ్యముతో అంతమవుతుంది. సంతోషప్రదమైన కాలము. కార్యజయము ఒనగూడుతుంది. లాభము ద్విగుణీకృతముగా ఉంటుంది. కాని ఇనుమడించిన భీతి, వైకల్యము సంప్రాప్తమవుతవి. 3 వరకు విఘ్నములు 3 నుంచి శత్రునాశము. 30, 1 తేదీలు మంచివి. శతభిషం- ప్రయత్నముతో కార్యసాధనము, 27 బంధుదర్శనము కాలాతిక్రమణ భోజనము, 28 ఇష్టమిత్రగోష్ఠి కార్యాటంకము, 2 బంధుదర్శనము విద్వద్గోష్ఠి ఇష్టమిత్రగోష్ఠి శ్వేతవస్తులాభము. పూర్వాభాద్ర- అకారణ శత్రుత్వము, 28 బంధుదర్శనము పుణ్యకర్మాచరణ, ఇష్టమిత్రగోష్ఠి నిర్హేతుక శత్రుత్వము, 2 బంధుదర్శనము లాభకారులగు మనుష్యులతో మాట్లాడుట, 3 ఇష్టమిత్రగోష్ఠి స్త్రీ సౌఖ్యము.

మీనం:

పూర్వాభాద్ర 4 వ పాదము, ఉత్తరాభాద్ర, రేవతి.

ఈవారము వ్యయముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది. సుఖప్రదమైన కాలము కాని దరిద్రదశ, శ్రమము, వైరము, ధననాశము, శత్రుభీతి, అవమానము సంప్రాప్తమవుతవి. 3 వరకు సంతోషము 3 నుంచి విఘ్నములు. 2, 3 తేదీలు మంచివి. ఉత్తరాభాద్ర - కించిద్ధన లాభము, 28 బంధుదర్శనము సుఖభోజనము, 29 ఇష్టమిత్రగోష్ఠి మధురపదార్థ భక్షణము 3 బంధుదర్శనము ధనలాభము ఇష్టమిత్రగోష్ఠి ధనలాభము. రేవతి- యత్నీకృత కార్యాలస్యము, 29 బంధుదర్శనము అన్యకులజులతో పరిచయము దష్టమిత్రగోష్ఠి శయ్యాభోగము, 3 బంధుదర్శనము ధనలాభము.

స్వగతం :

బస్‌స్టాప్

శ్రీ ఆర్. కె. రావు

మీలో చాలామంది నన్ను ఎరిగుండే వుంటారు. కాని ఎటొచ్చీ నేను మరీ పరిచయస్థురాలినవటంవల్ల మీరు నన్నంతగా పట్టించుకోవటంలేదుఅంతే! నాకు మా అమ్మా, నాన్నా వాళ్ళు పెట్టినపేరు ఏమిటో జ్ఞాపకంలేదుగాని ఆర్. టి. సి. వాళ్ళధర్మమాఅని ఇప్పుడు నన్నంతా "స్టేజిఆరు" అనిపిలుస్తున్నారు. అసలు పదేళ్ళక్రితం ఆర్. టి. సి. వాళ్ళు నా వొంటినిండా పనువు, అకువచ్చ వాతలుపెట్టి నామొహాన "ఆరు" ముద్రవేసి ఇక్కడ పాతేసినప్పుడు, కాలానుగుణ్యంగా నాకింత ప్రాముఖ్యంవస్తుందని వాళ్ళనుకొని వుండరు. అందుకనేనేమో అప్పట్లో వాళ్ళు నాకు కనీసం ఎండ, వానల నుంచి తలదాచుకోటానికి ఒక పెద్దు అయినా వేయించలేదు.

నేను ఇక్కడికి వచ్చినకొత్తలో ఈ ప్రాంతం అంతగా అభివృద్ధి పొందలేదు. విసిరి పారేసినట్లుగా అక్కడొక ఇల్లు ఇక్కడొక ఇల్లు వుండేవి. కాకపోతే కూలి,నాలిచేసుకునేవాళ్ళ గుడిసెలుమాత్రం ఎక్కువగానే వుండేవి. రాత్రి ళ్ళు వాళ్ళు ఇప్పటిభావలో పిలువబడే నీరా సేవించి చేసేగోల నేను భరించలేకపోయేదాన్ని. అప్పుడప్పుడు అనీరా పెద్దలువచ్చి నాదగ్గర నిల్చుంటే కడుపులో చెయ్యిపెట్టి తిప్పినట్లుండేది. ఎటుతిరిగీ గత ఆరేళ్ళలోను నేనువున్నప్రాంతం బాగా అభివృద్ధిపొందింది. అమాటకొస్తే ఇప్పుడు ఈ మహాపట్నంలో బాగా రద్దీవున్న ప్రాంతం ఇదేనేమో! ఇదివరకటి చెడు వాసనలు ఇప్పుడు నేను భరించివలసిన అవసరంలేదు. ఇప్పుడు నాదగ్గర అంతా పెద్దపెద్ద ఆఫీసర్లు, నీటుగా ముస్తాబైన నవనాగరిక యువతీయువకులు నిల్చొంటున్నారు. వాళ్ళదగ్గర నుంచి వచ్చే వింతవింత సువాసనలు పీలుస్తూ ప్రొద్దు హాయిగా గడిపేస్తున్నాననే చెప్పాలి. కాకపోతే అప్పుడప్పుడూ కొంతమంది పెద్దలు నిర్దాక్షిణ్యంగా నామీద కిల్లీ నమిలి వుమ్మేస్తుంటారు. వాళ్ళనిచూస్తే మాత్రం నాకుచాలా కోపం, అసహ్యంకూ